నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 24, జూలై 2025 16 పేజీలు




మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

8లో...

# ఆధునిక వసతుల కల్పనపై.. ఫోకస్





2లో..

- డిజిటల్ తరగతుల నిర్వహణ
- సైన్స్ ల్యాబ్స్ అభివృద్ధికి చర్యలు
- ప్రజా ప్రతినిధులు ముందుకొస్తే అన్ని నియోజకవర్గాల్లో అమలు
- ఇక విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రం
- ఆగస్టు మాసంలో అందించే లక్ష్యంగా కార్యాచరణ
- ఆన్ లైన్ లో ప్రోగ్రెస్ కార్డులు భద్రపరిచేలా చర్యలు

## సిఎస్ఆర్ నిధులతో వసతుల కల్పనకు నిర్ణయం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు, వసతుల కల్పనకు అనేక చర్యలు తీసుకుంటుంది. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా సౌకర్యాలను కల్పించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వము ముందుకు సాగుతుంది. నేటి విద్యా విధానానికి అనుగుణంగా బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. ఉపాధ్యాయులకు కూడా శిక్షణ దీంతో శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యేలా బోధిస్తున్నారు.

## ఉపాధి చూపేవారికి వేతనం రాక నిరాశ

- ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బందికి మూడు నెలలుగా అందని జీతభత్యాలు
- అప్పుల పాలవుతున్న ఉపాధి హామీ సిబ్బంది
- భారంగా మారిన కుటుంబ పోషణ

చిట్యాల రూరల్, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి కూలీలకు ఉపాధి పనులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలంటే క్షేత్రస్థాయిలో

2లో..



## మిల్లుల్లోకి చేరిన ధాన్యం ఉన్నట్లా.. లేనట్లా..?

- రూ.కోట్ల విలువచేసే ధాన్యంను మాయం చేసి బోర్డులు తిప్పేసిన మిల్లర్లు
- ప్రభుత్వానికి రూ.కోట్ల ప్రజా ధనానికి టోకరా
- అడ్రస్ లేని టెండర్ వేసిన బయాకి ధాన్యం
- క్షేత్ర స్థాయిలో విచారణ జరిపిస్తే వెలుగులోకి రాన్నున్న మరిన్ని అక్రమాలు
- ఫిజికల్ వెరిఫికేషన్ చేయకుండా అధికారులపై ఒత్తిళ్లు
- ముందుకు నుయ్యి.. వెనక్కు గొయ్యిగా మారిన సివిల్ సప్లై శాఖ
- దృష్టి సారించని ఉన్నత స్థాయి అధికారులు

### గుట్టు విప్పని అధికారులు

ప్రభాతవార్త – భువనగిరి
రూ.కోట్ల విలువచేసే ధాన్యంను మింగిన కొంత మంది మిల్లర్లు బోర్డులు తిప్పేస్తున్నారు. గత మూడేళ్ల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలం వేసిన ధాన్యం బస్తాల నుంచి కొంత మంది మిల్లర్లు మాయాజాలం ప్రదర్శించి రూ.కోట్ల విలువచేసే ధాన్యంను దారి మల్లించిన సంఘటనలు లేకపోలేదు. వాస్తవంగా 2022-23 రబీ సీజన్లో 410911.600 మెట్రిట్ టన్నుల దాన్యంను

2లో..






2వ పేజీలో..

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై బిజెపి వివరణ ఇవ్వాలి

- బీసీ రిజర్వేషన్‌పై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త
ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ రాజీనామా పై బిజెపి వివరణ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి రాజీనామా పార్లమెంట్ లో తీవ్ర చర్చకు దారితీస్తుంది అన్నారు. భారీగా నోట్ల కట్టలతో పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ పై వ్యవహరించిన తీరు, కాశ్మీర్ పహల్గం వైఫల్యం పై ప్రతిపక్ష నాయకునికి ఎక్కువ సమయం ఇచ్చిన నేపథ్యంలో రాజీనామా జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దీనిపై బిజెపి సమగ్ర వివరణ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో కేంద్ర బిజెపి ప్రభుత్వ

## ఆధునిక వసతుల కల్పనపై ఫోకస్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉన్నత ఫలితాల సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి సర్కార్ బడులకు ఆధునిక వసతులను కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ ఆధునిక వసతుల కల్పనపై ఫోకస్ పెట్టింది. ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు ఉండేలా నిధులు కేటాయించి ఖర్చు చేసేందుకు పక్కా కార్యా చరణతో ముందుకు సాగుతుంది. పాఠశాలల్లో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్స్ డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసేందుకు గాను సి ఎస్ ఆర్ నిధులు వినియోగించనున్నారు. ఆధునిక వసతులను ఈ నిధులతో కల్పించనున్నారు. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేవని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. యు డైస్ ప్రకారం 55 శాతం పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్స్ లేవని తేలింది. 26!! పాఠశాలల్లో మాత్రమే డిజిటల్ బోర్డులు ఉన్నాయి. ప్రహరీ గోడలు లేని పాఠశాలలు ఉన్నాయి. మరుగుదొడ్లు కూడా పూర్తిస్థాయిలో లేని పాఠశాలలు ఉన్నాయి. దీంతో పరిస్థితులను గుర్తించిన ప్రభుత్వము పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు కార్పొరేట్ సంస్థ లు పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులను వినియోగిం చుకోవాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తుంది. 500 కోట్ల నికర విలువ కలిగిన సంస్థలు లేదా వెయ్యికోట్ల వార్షిక టర్నోవర్ లేదా ఐదు కోట్ల వార్షిక నికర లాభం పొందిన కంపెనీలు సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. లాభాల్లో రెండు శాతం అందుకు కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ బోర్డులు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, గ్రంథాలయా లను ఏర్పాటు చేయనున్నారు ఈ సౌకర్యాలను కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో ఉంటాయి. అందుకే ప్రభుత్వం కార్పొరేట్ హంగులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. నల్లగొండ జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 1483 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 87,769 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 1029 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వీటిల్లో 51 956 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 948 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 47,017 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారు. దశలవారీగా ఆధునిక హంగులను ఆయా పాఠశాలలకు కల్పించనున్నారు. ముందుగా పాఠశాలలకు ఆధునిక హక్కులను కల్పించేందుకుగాను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ నియోజకవర్గాన్ని ప్రయోగాత్మకంగా ఎంచుకో వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. త్వరలో కార్యాచరణ ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో 119 నియోజ కవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చి ఆసక్తి కనపరిస్తే ఆ నియోజకవర్గాలను కూడా పరిగణలోకి తీసుకొని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయనున్నారు. నల్లగొండ, మునుగోడు నియోజకవర్గాలలోని పాఠశాలలను సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిపరిచేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముందుకు వచ్చారు. ప్రస్తుతము పలు సంస్థలు విద్యారంగా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను వినియోగి స్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పాఠశాలల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించి కార్పొరేట్ హంగులు కల్పించను న్నారు. ఇది ఇలా ఉండగా విద్యాశాఖ మరో అడుగు ముందుకేసి విద్యార్థులకు సమగ్ర ప్రగతి పత్రం అందజేసేందుకు నిర్ణయించింది. పశ్చిమబెంగాల్, కేరళ, తమిళ నాడు తదితర రాష్ట్రాలు మినహాయిస్తే మిగిలిన రాష్ట్రాలన్నీ ఈ విద్యా సంవత్సరం ప్రోగ్రెస్ కార్డు విధానాన్ని అమలు చేస్తామని కేంద్రానికి హామీ ఇచ్చాయి. ఇంతకుముందు ప్రోగ్రెస్ కార్డులో ఉన్న వివరాలతో పాటు విద్యార్థుల గురించి ఉపాధ్యా యుల అభిప్రాయాలను కూడా పొందు పరుస్తారు. విద్యార్థులకు పాఠశాలల నుండి ఏ విధమైన సహకారం అవసరము తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరిస్తారు. విద్యార్థులు ఏ విధమైన పురోగతి సాధిస్తున్నారో తెలుసుకొని కార్డుల్లో నమోదు చేస్తారు. సహచర విద్యార్థుల అభిప్రాయాలను కూడా తీసుకుం టారు. గృహ ల్లో చదువుకునేందుకు ఉన్న విద్యా వనరులైన మొబైల్స్, దినపత్రికలు, ఇంటర్నెట్, పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా లేవా కూడా ప్రోగ్రెస్ కార్డులో పొందుపరుస్తారు. ఈ కార్డులను ఆన్లైన్ లో భద్రపరుస్తారు. ఈ మేరకు యాప్ రూపొందిస్తున్నారు. ప్రోగ్రెస్ కార్డుల నమూనా విషయమై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులతో హైదరాబాదులో సమావేశం కూడా నిర్వహి ంచారు. అన్ని విషయాలపై ప్రభుత్వానికి నివేది కలను సాధ్యమైనంత తొందరలో విద్యాశాఖ అందజేస్తాయి. ప్రభుత్వం ఆమోదించగానే సమ గ్ర శిక్ష అధికారులు ప్రోగ్రెస్ కార్డులను ముద్రించి పాఠశాలలకు పంపుతారు. నూతన విద్యా విధానం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టింది.

## మిల్లుల్లోకి చేరిన ధాన్యం ఉన్నట్లా.. లేనట్లా..!?

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం ఖరీదు చేసింది. ఇందులో గత ప్రభుత్వం 186181.725 మెట్రిక్ టన్నుల ధాన్యంను ఈ టెండర్ ద్వారా వేళం వేసింది. ఇందులో 153867.565 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సంబందించిన సిఎంఆర్ రాగా మరో 32314 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సంబంధిత మిల్లుల నుంచి సిఎంఆర్ రావాల్సి ఉంది. ఇందులో ఇటీవల 2971.194 మెట్రిక్ టన్నుల ధాన్యంను పిలిఫిన్స్ దేశానికి ఎగుమతి చేశారు. ముచ్చటగా మూడేళ్లు గడుస్తున్నా మరో 29342 మెట్రిక్ టన్నుల ధాన్యంకు జిల్లాలో కొన్ని మిల్లుల నుంచి ప్రభుత్వంకు సిఎంఆర్ ఇవ్వాల్సి ఉంది. టెండర్ వేసిన ధాన్యం మిల్లుల్లో లేకపోయినా సంబంధిత మిల్లుల యజమానుల నుంచి సిఎంఆర్ రాబట్టడానికి పడరాని పాట్లు పడుతున్నా ప్రయోజనం లేకుండా పోయిన వాతావరణం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. వాస్తవంగా 40 మిల్లుల్లో 18 మిల్లులు వంద శాతం సిఎంఆర్ ఇచ్చినప్పటికీ ఇందులో 4 మిల్లులు టెండర్ వేసిన ధాన్యంకు గింజ సిఎంఆర్ ఇవ్వని మిల్లులు ఉండటం గమనార్హం. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యం తేకపోయినా తెచ్చినట్లు కనికట్టు లెక్కలు చూపుతూ ఏకంగా కొన్ని రైస్ మిల్లుల్లో దిగుమతి అయినట్లు దర్జాగా ట్రక్ షీట్లు సృష్టించి రూ.లక్షల ప్రభుత్వ నిధులకు టోకరా వేసిన సంఘటన సంబంధిత జిల్లా శాఖ అధికారులను కుదిపేసింది. ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి మాయాజాలం సృష్టించి రూ.లక్షల కాజేసిన అక్రమార్కులపై కొరడా ఝులిపించకుండా కొంత మంది తీవ్ర ఒత్తిళ్లు తీసుకవస్తుండటంతో సివిల్ సప్లై అధి కారుల పరిస్థితి ముందు నుయ్యి.. వెనక్కి గొయ్యి అన్న చందంనంగా మారింది. ఇప్పటి వరకు ప్రభుత్వానికి సిఎంఆర్ ఇవ్వాల్సిన మిల్లుల వద్ద ధాన్యం నిల్వలు సేఫ్గా ఉన్నాయా.. లేవా అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఇటీవల గుండాల మండలంలో ఓ రైస్ మిల్లులో సుమారుగా రూ.6 కోట్ల విలువచేసే ధాన్యంను పూర్తిగా మాయం చేసి బోర్డు తిప్పేసిన సంఘటన మరువకముందే ఇదే జిల్లా పరిధిలోని భూదాన్పోచంపల్లి మండలంలో మరో రూ.10 కోట్ల విలువచేసే ధాన్యంను మాయం చేసినట్లు సివిల్ సప్లై ఉన్నతాధికారుల విచారణలో బట్టబయలైంది. మాయమైన రూ.కోట్లాది విలువచేసే ధాన్యం డబ్బులను రికవరీ చేయడానికి సివిల్ సప్లై శాఖ తలలు పట్టుకుంది. కాగా జిల్లా పరిధిలో కొన్ని రైస్ మిల్లుల్లో రికార్డుల ప్రకారం ఉండాల్సిన ధాన్యంను మాయం చేసి మాయాజాలం సృష్టించిన కొంత మంది మిల్లర్లు క్షేత్ర స్థాయిలో విచారణకు వస్తున్న అధికారులకు మాయ విద్యను ప్రదర్శిస్తూ కాలం గడుపుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. 2024-25 రబీ సీజన్లో 376363.520 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లులకు ఎగుమతి చేస్తే కొన్ని మిల్లుల నుంచి 7131 ఎసికెఎస్ల సిఎంఆర్ రావాల్సి ఉన్నట్లు సమాచారం. 2017-18 ఖరీప్ సీజన్ నుంచి 2023-24 రబీ మధ్య కాలంలో 3622927.238 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి ఖరీదు చేసినట్లు అధికారుల ఘనాంకాలు వెల్లడిస్తున్నాయి. మిల్లుల్లోకి ఎగుమతి చేసిన ధాన్యం ఎక్కడా పక్కదారి పట్టకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అదనపు కలెక్టర్ సారథ్యంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగినప్పటికీ కొంత మంది మిల్లర్లు మాత్రం అంది వచ్చిన అవకాశాలను దొడ్డి దారిన వెతుక్కుని బోగస్ రైతుల పేరిట ట్రక్ షీట్లను సృష్టించి రూ.లక్షల ప్రజా ధనాన్ని మింగారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రస్తుత యాసంగి సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు సక్రమంగా ఉన్నాయా.. లేదా అనే కోణంలో సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపడితే అస్సలు గుట్టు రట్టు అయ్యే అకాశాలు లేకపోలేదు.

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై బిజెపి వివరణ ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల ఉద్దేశం దాగి ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఒక అడుగు ముందుకు వేసి భారత పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ప్రవేశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ చొరబాటు దారుల పేరుతో మైనార్టీల ఓట్లు తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని బిజెపి విఫల ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 8న దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్నామన్నారు. ఎన్నికల కమిషన్ అ ప్రజాస్వామ్యిక విధానాలపై మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరసన తెలుపుతామన్నారు. రాష్ట్ర శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్రపతికి పంపించిందన్నారు. మూడు నెలలు దాటుతున్న నేటికీ ఆ విషయంపై ఆమోదం తెలపలేదని, కనీసం బిజెపి తమ అభిప్రాయ వివరణ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రం పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి రావలసిన నిధులపై ఒత్తిడి తీసుకురావడంలో ఘోరంగా విఫలమైనారని తెలిపారు. వారి వల్ల రాష్ట్రానికి ఏ విధమైన ఉపయోగం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ లో నేటికీ నిధుల కొరతతో వైద్యం సరిగా అందడం లేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం మాదిరిగానే దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ వైద్యశాలలో వైద్యం అందుతుందని ఎద్దేవా చేశారు. ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా సిబ్బందిని మోలిక సదుపాయాలు కొరకు నిధులు కేటాయించాలన్నారు. మూసి ప్రక్షాళన కోసం రూ4.5 వేల కోట్లు కావాలని కేంద్రానికి పంపిన ఫలితం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000, మహిళలకు రూ. 2500,కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, ఎస్సీ, ఎస్టీలకు దళిత బంధువు లాంటి వూసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారికి 120 గజాలు స్థలం చొప్పున ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన నిరక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల నిరక్ష్యం వహిస్తే ఆ ప్రజలే గుణపాఠం చెప్తారని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష పార్టీ నాయకులతో మాట్లాడి కేంద్రంతో మాట్లాడాలని కోరారు. బనకచర్లపై ఏపీతో ఇలాంటి చర్చలు జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే ఏపీ మంత్రి బనకచర్లపై మాట్లాడినామని, త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని అక్కడి ప్రజలకు తెలియజేస్తున్నాడు అన్నారు. ఇందులో నిజానిజాలు తెలియవలసి ఉందన్నారుపక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ తమ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం అ ఖిలపక్షాలను కలుపుకొని ముందుకు పోతున్నారన్నారు. బసవతారక నగర్ భూమిని లాక్కునేందుకు ప్రైవేటు గుండాల తోటి ప్రజలపై దాడి చేయిస్తున్నారని విమర్శించారు. ఆ పేద ప్రజలకు సిపిఎం మద్దతు ఇచ్చి అండగా ఉంటుందన్నారు.ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ. 600,కనీసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, గడ్డం వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చూపేవారికి వేతనం రాక నిరాశ

**(మొదటి పేజీ తరువాయి..)**

పనిచేసే సిబ్బంది అవసరం. కానీ రాష్ట్రవ్యాప్తంగా ఈబాధ్యతలను నిర్వర్తించే సిబ్బందికి నెలల తరబడి వేతనాలు అందక ఆర్థికంగా కుదేలవుతున్నారు. దీంతో కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇంటి అద్దె, రుణ వాయిదాల చెల్లింపులు చేయలేక మానసిక వేదనకు గురవుతున్నారు. మండలాల్లో చేపట్టే ప్రతి పనిలో క్షేత్రసహాయకులు, సాంకేతిక నిపుణులు (టీఏ), కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీవోల నుంచి ఉన్నతాధికారుల వరకు పనిచేస్తారు.

### సిబ్బంది చేస్తున్న బాధ్యతలు చాలానే...

పనుల ప్రణాళికలు సిద్ధం చేసి లక్ష్యం చేరేలా కూలీలకు పనులు కల్పించడం, మస్టర్లలో పేర్ల నమోదు చేసుకుని వారి ఫోటో తీసి యాప్లో నిక్షిప్తం చేస్తారు. పని పూర్తయిన తర్వాత మరో దఫా ఫోటోలు తీయడం, కొలతలు నమోదు చేయడం, చెట్ల పెంపకం, ఇంకుడు గుంతల నిర్వహణ, గ్రామ నర్సరీల పర్యవేక్షణ వంటి ఎన్నో బాధ్యతలు వీరిదే. డేటాను ఆన్లైన్లో సమర్థంగా అప్లోడ్ చేస్తూ, ప్రభుత్వ పథకాలను క్రియాశీలకంగా అమలు చేస్తున్నారు. కానీ తాము పని చేసిన దానికి సకాలంలో వేతనం రాక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగుల జీతాలు, కార్యాలయాల అవసరాలకు నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఇందుకోసం ప్రతి నెలా బడ్జెట్ కేటాయిస్తోంది. గతంలో ప్రతి నెల 10వ తేదీలోపు ఉద్యోగులు, సిబ్బంది బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమయ్యేవి. కానీ మూడు నెలలుగా వేతనాలు విడుదల కాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

### 18 గ్రామాలు.. 13 మంది క్షేత్రసహాయకులు...

చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో 13 మంది క్షేత్రసహాయకులు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ), ఏపీవో, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లు ఒక్కొక్కరు చొప్పున మొత్తం 20మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి ఏప్రిల్, మే, జూన్ నెలల జీతభత్యాలు ఇప్పటి వరకు చెల్లించలేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు సమస్యను విన్నవించాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని మండలంలోని ఉద్యోగులు, సిబ్బంది కోరుతున్నారు.

### స్పర్శ యాప్లో వివరాలు నమోదు చేయడంలో జాప్యం..

జీతాలపై ప్రభావంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసే పథకాల కింద విడుదలయ్యే నిధులను పర్యవేక్షించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉమ్మడి పథకాల సీఎస్ఎన్ ( సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్) నిధుల వినియోగంలో పారదర్శకత, సమర్థత మరింత బాధ్యతను పెంచేందుకు స్పర్శ అనే నూతన డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. అయితే ఈ యాప్ లో సిబ్బంది వివరాల నమోదు ఆలస్యం కావడం, సాంకేతిక లోపాలను పరిష్కరించకపోవడం వల్ల వేతనాల చెల్లింపుపై ప్రభావం చూపుతోంది. దీంతో సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు.

### ఉన్నతాధికారులు చొరవ తీసుకుంటే సకాలంలో జీతాలు..

ప్రతి ఏటా జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నదని ఉన్నతాధికారులకు విన్నవిస్తే, రాష్ట్రస్థాయిలో యాప్కు సంబంధించిన సాంకేతికత లోపం అని చెప్పడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు చొరవ తీసుకొని యాప్లోని సాంకేతిక సమస్యను పరిష్కరిస్తే వేతనాల విడుదల సజావుగా జరుగుతుందని సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, ఈ విషయంలో కలెక్టర్లు సైతం చొరవ తీసుకోవాలని ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బంది కోరుతున్నారు.

### అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం : మర్రి రమేష్, క్షేత్ర సహాయకుల సంఘం నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఉరుమడ్ల

ఉపాధిహామీ పథకంలో 2006 నుంచి క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్నా. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీనికి తోడు మూడు నెలలుగా వేతనాలు రాక అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. బడులు పునఃప్రారంభం కావడంతో పిల్లలు పుస్తకాలు, దుస్తులు తదితర వస్తువుల కొనుగోలుకు పడరాని పాట్లు పడుతున్నాం. వేతనం సక్రమంగా వస్తేనే మా ఇల్లు గడుస్తుంది. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేసి సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలి.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

నలుగురు నిందితుల ని రిమాండు కు తరలించిన పోలీసులు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ప్రతినిధి, జులై 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల దొంగల ముఠాను నల్లగొండ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసారు . కేసుకు సంబందించిన వివరాలు నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం మీడియా సమావేశంలో వెల్ల డించారు. నల్లగొండ ఆర్టిసి బస్ స్టాండ్ ఎదురుగా వున్న సవేరా లాడ్జ్ లో ని ఓ గదిలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు ఈ నెల 22 న స్థానిక పోలీసులకు విశ్వసనీయమైయన సమాచారం అందింది. దీంతో నిఘాపెట్టిన పోలీసులు ఆదేరోజు సాయంత్రం వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఏపి లోని వెస్ట్ గోదావరి జిల్లా ,నర్సా పూర్ మండలము పేరుపాలెం గ్రామానికి చెందిన బాలెం రాజేష్ హైదరాబాద్ లోని తుర్క యంజాల్ నివసిస్తూ ఉండేవాడు . హైదరాబాద్ లోని బాలాపూర్ క్రాస్ రోడ్ కు చెందిన దస్తర్ బండి షఫీ లు గతములో ఎల్బి నగర్, సరూర్ నగర్, కూకట్ పల్లి, బంజారా హిల్స్ పోలీసు స్టేషన్ పరిదిలో పలు ద్విచక్ర వాహనాల చోరీ కేసులలో చర్లపల్లి లో జైలు శిక్ష అనుభవించి విడుదలయ్యారు . నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం , యరసానిగూడెం గ్రామానికి చెందిన ఉబ్బని




యోగేశ్వర్ తుర్క యంజాల్ నివసిస్తూ కారు డ్రైవర్ గా పనిచేసేవాడు. ఈ క్రమములో బాలెం రాజేష్, దస్తర్ బండి షఫీ ల తో యోగేశ్వర్ పరిచయం ఏర్పడింది . వీరంతా కలిసి మద్యం తాగుతూ విలాసవంతమైన జీవితం గడపాలంటే డబ్బులు కావాలని అందుకు చోరీ చేయటమే సులువైన మార్గమని నిర్ణయించుకున్నారు. ఇందుకు రాత్రి సమయంలో చోరీలు చేయాలని నిర్ణయించుకొని యోగేశ్వర్ తన పాత మిత్రులైన వల్లూరి యువరాజ్ చంద్ర, సాయి కుమార్, శ్రీకాంత్ లకి చెప్పాడు . అందరూ కలిసి టీం గా ఏర్పడి రాష్ట్రంలోని పలు జిల్లాలో బైక్ లను ను దొంగిలించి బైక్ పై గ్రామాల్లోకి వెళ్ళి చోరీ చేసి బైక్ ను గ్రామ శివారులో వదిలి హైదరాబాదు పారిపోయేవారు. చోరీ చేసిన సొత్తును విక్రయించి జల్సా చేసేవారని ఎస్పీ వెల్లడించారు .వీరంతా కలిసి రాష్ట్రం లోని రాచకొండ కమీషనరేట్ పరిధిలో 3 ,హయాత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్టు, మోత్కూరు పోలీసు స్టేషన్ ల పరిధిలో, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఒక్కో చోరీ ,షాద్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వరంగల్ కమీషనరేట్ పరిధిలో 4, ధర్మసాగర్, ఖాజీపేట మరియు మహబూబ్ 1 ,జిల్లాలోని రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో , నల్లగొండ జిల్లాలోని 14 ,నల్లగొండ టూ టౌన్5, నల్లగొండ వన్ టౌన్ 2, నల్లగొండ రూరల్2, చిట్యాల1, నార్కెట్ పల్లి2, చండూరు1, మునుగోడు1 , మొత్తం 23 దొంగతనాలు చేసినట్లు నేరం అంగీకరించినట్లు ఎస్పీ చెప్పారు .ఈ కేసుల్లో సంబంధం ఉన్న తలారి మనోజ్ గంజాయి కేసులో నల్లగొండ జైలు లో శిక్ష అనుభవిస్తుండగా , సాయి కుమార్, శ్రీకాంత్ లు పరారీలో ఉన్నట్లు తెలిపారు . వీరివద్దనుంచి 25 లక్షల విలువ గల 20 తులాల బంగారు ఆభరణాలు,1 కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు , 2.5 కేజీల వెండి చెంబు, పల్లెము , ద్విచక్ర వాహనం , రెండు లాప్ టాప్ లు, నాలుగు సెల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్పీ పేర్కొన్నారు . నల్గొండ డిఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో దొంగలను పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన నల్గొండ టు టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రాఘవ రావు, టు టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సైదులు, నల్లగొండ రూరల్ ఎస్ ఐ సైదా ,హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు , కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి , శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా ఎస్పీ అబినంధించి రివార్డ్ లు అందజేశారు .

# నకిలీ మద్యం తయారీలో కీలక సూత్రధారులెవరు..?

.. చెక్‌పోస్టులలో తనిఖీలు తూ..తూ మంత్రమేనా

.. ఆంధ్రాలో పట్టుబడిన మద్యం తరలింపుపై కొరవడిన నిఘా

... నకిలీ మద్యం తయారీలో రాజకీయ నేతల పాత్ర

... బెల్ట్‌షాపుల్లో నకిలీ మద్యం అమ్ముతున్న మామూళ్ల మత్తుల్లో ఎక్సైజ్ శాఖ



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త*

ఇటీవల మూడు రోజులక్రితం మేళ్లచెరువు మండలంలోని రామాపురంలో ఒక ఇల్లు, షెడ్‌లో తయారు చేస్తున్న నకిలీ మద్యంతోపాటు అందులో ఉన్న పలువురిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేసిన విషయంలో అనేక అనుమానాలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాలను కేంద్రంగా చేసుకొని కొంతమంది బడా నాయకులు నకిలీ మద్యాన్ని తయారుచేసి ఆంధ్రాతోపాటు తెలంగాణలోని ఇతరజిల్లాలకు మద్యాన్ని సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తూ ప్రభుత్వ ఎక్సైజ్ ఆదాయానికి గండి కొడుతున్న నిఘా విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. నకిలీ మద్యం అమ్మకం, సరఫరా గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో కోదాడ ప్రాంతంలోని అనంతగిరి, ఇతర ప్రాంతాలలో మద్యం తయారు చేస్తూ పట్టుబడ్డ సంఘటనలు, కేసులు ఉన్నాయి. సామాన్య వ్యక్తి బైక్ నడుపుతూ రహదారిపై వెళుతుంటే వారిని ఆపి లైసెన్స్, ఆర్‌సిలాంటివి పరిశీలించే పోలీస్ అధికారులు నకిలీ మద్యం రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రానికి తరలి వెళుతున్నపుడు సరిహద్దు చెక్ పోస్టులలో తనిఖీలు గాలికి వదిలేసినట్లు విమర్శలు వినవస్తున్నాయి. ఆంధ్రా రాష్ట్రంలో 5 నుంచి 6 కేసులు నకలీ మద్యం వాహనాలు దొరికినవిషయంలో ఆ వాహనాలు తెలంగాణ ప్రాంతంలోని హుజూర్‌నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచే సరఫరా చేసినట్లు ఆంధ్రా అధికారులు గుర్తించి కొన్ని నెలల క్రితం చెప్పినా తెలంగాణ ఎక్సైజ్ అధికారులు ఈ విషయంలో సరైన రీతిలో తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించలేదని, చెక్‌పోస్టల వద్ద పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించటం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా మేళ్లచెరువు ప్రాంతం నుంచి ఎన్నోసార్లు అక్రమంగా తయారు చేసిన మద్యం ఆంధ్రా రాష్ట్రం, ఇతర తెలంగాణ ప్రాంతాలకు వెళ్లినట్లు పుకార్లు షికార్లు చే స్తున్నాయి. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దులలో పనిచేస్తున్న ఎక్సైజ్, పోలీస్, రవాణశాఖ అధికారులు ముడుపులకు ఆశపడి తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదనేది నిత్య సత్యం. ఒకవైపు గంజాయి ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు రావడం, ఇక్కడి నుంచి నకిలీ మద్యం ఇతర ప్రాంతాలకు సరఫరా జరుగుతున్నా నిఘా నేత్రాలు, చెక్‌పోస్ట్ సిబ్బంది ఆయా పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది ఏ విధంగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరో ఒక రి దగ్గర 50 గ్రాముల నుంచి 100 గ్రాముల గంజాయి లభిస్తే ప్రచారం చేసుకునే పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది ఒక పెద్ద నకిలీ మద్యం తయారీ కేంద్రం బ హిరంగంగా నడుపుతుంటే ఏం చేశారని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ నకిలీ మద్యం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడంతోపాటు గ్రామాలలో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాప్‌లలో భారీ స్థాయిలో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆ శాఖ అధికారుల అలసత్వం, అవినీతి కనపడుతుంది. మేళ్లచెరువు ప్రాంతంలో నకిలీ మద్యం తయారీ విషయంలో కొంతమంది ముఖ్యులను ఎ క్సైజ్ అధికారులు వదిలేసి వారి అనుచరులపై కేసులు పెట్టి చేయి దులుపుకున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంలో పూర్తి స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అ ధికారులను నియమించి పూర్తి స్థాయిలో విచారణ చేస్తే తెరవెనుక ఉన్న అసలు నిందితులు, వారికి సహకరిస్తున్న అధికారులు బయటకు వచ్చే అవకాశం ఉంది.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**పెద్దవూర జూలై 23 ప్రభాతవార్త** విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, భోజనంలో నాణ్యత పాటించాలని డీఈఓ బిక్షపతి అన్నారు. బుధవారం విద్యాశాఖ అధికారి బిక్షపతి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదే విధంగా స్టోర్ రూమ్, కిచెన్ రూమ్, పాఠశాల పరిశుభ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఓ జోత్స్న కు సూచించారు విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఏటీసీ పనులను త్వరితంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

*హాలియా, ప్రభాతవార్త, జూలై 23:*



ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) పనులను త్వరితంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం హాలియా ఐటిఐ లో కొనసాగుతున్న ఏటిసి పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్య విద్యను అందించేందుకు టాటా గ్రూప్ వారు హాలియాలో ఏటీసీకి 33 కోట్లు మంజూరు చేశారని మిషనరీ వచ్చినా కూడా ఫిట్టింగ్ చేయడంలో కాంట్రాక్టర్ నిరక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తపరిచారు. పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వాటి పురోగతి గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. వేగవంతంగా జరగడానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. వారి వెంట సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, నాయకులు కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మలిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, తాహసిల్దార్ రఘు, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, కమిషనర్ రామదుర్గారెడ్డి, పిడి రాజకుమార్, భగవాన్ నాయక్, గౌని రాజా రమేష్ యాదవ్, చెరుపల్లి ముత్యాలు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల కు సౌండ్ సిస్టమ్ (మైకు ) బహుకరణ.

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 24:*



మండల పరిధి నాయకుని తండా ప్రాథమిక పాఠశాలకు కీర్తిశేషులు పరిక లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ కు చెందినటువంటి పరిక నాగ భూషణం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ 15000 రూపాయల విలువ గల సౌండ్ సిస్టం ను బహుకరించగా మండల విద్యాధికారి కొన మంచిలి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ప్రధానో పాధ్యాయులు పరిక అంజిబాబు అధ్యక్షతన సమావేశంలో ఈ సందర్భంగా మండల విద్యాధి కారి మాట్లాడుతు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను అదేవిధంగా సహకరించిన గ్రామస్తులను అబి నందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం పదిమంది విద్యార్థులు ఉన్న పాఠశాలను నేడు 43 మంది విద్యార్థులకు పెంచిన ఉపాధ్యాయులను అభినందించి పాఠశాలకు గ్రామస్తుల సహాయంతో పెయింటింగ్స్ వేయడంతో పాటు ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది అన్నారుఈ కార్యక్రమం లో మేరావత్ ముని నాయక్, ఉపాధ్యాయుడు మేరావత్ భాను, మేరావత్ రంగా మరియు పాఠశాల ఉపాధ్యాయులు రామాచారి ,బిచ్యాలు, నాగేందర్, ఆయాలు పాల్గొన్నారు

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వినతి

**హాలియా, ప్రభాతవార్త, జులై 23:** ఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు.ఎస్.పి.సి )మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండల తహశీల్దారుకి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఫ్ జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవి, అనుముల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతపల్లి రవీందర్, ఎస్కే సయ్యద్ మియా, ఉపాధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, మద్దెల ప్రసాద్, రమావత్ ప్రశాంత్ కుమార్, కృష్ణవేణి మేడం, కే మహేష్, ఎస్.కె షాబుద్దీన్, అంజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



**మునగాల. జూలై 23 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ మునగాల్లో ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్ని బంద్ చేయించి తమ యొక్క నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి .శివ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తుందని అన్నారు. ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు .గురుకులాలు, కస్తూరిబా పాఠశాలలో ఇతర వసతి గృహాల్లోఫుడ్ పాయిజన్ ఘటనల పై తగు విచారణ నిర్వహించాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా నివారించాలని కోరారు.పెండింగ్ మెస్ కాస్మోటిక్, మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కళాశాల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని, బెస్ట అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు మంజూరు చేయాలని అన్నారు. తదితర డిమాండ్ల సాధన కోసం నేడు విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేనియెడల రానున్న కాలంలో విద్యార్థి ఉద్యమాన్ని బోలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ ,ముస్తఫా, చందు, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**



దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారము పోరాట కమిటీ నాయకులు తాసిల్దార్ సరితకు వినతి పత్రం అందజేశారు. 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని కోరారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండేలా చూడాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని అన్నారు.దీర్ఘకాలంగా 30 డిమాండ్స్ పెండింగ్లో ఉన్నందున వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వి ఎల్ ఎన్ చారి, మహమ్మద్ మోలానా, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూముల్లోకి చేరిన వరద నీరు





**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**

మండలంలో కురిసిన భారీ వర్షానికి వ్యవసాయ భూముల్లోకి వరద నీరు చేరింది. కుండ పోత వర్షం ఆగకుండా కురవడంతో కరిగట్టు చేసి వెదజల్లే పద్ధతిలో విత్తనాలు చల్లిన వ్యవసాయ భూముల్లోకి వరద నీరు చేరడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరిగి విత్తనాలను వెదజల్లాలని రైతులు పేర్కొంటున్నారు. కరిగట్టు చేసి విత్తనాలు చల్లాలని అంటున్నారు. సుమారు 500 ఎకరాల్లో వరద నీరు చేరడంతో తిరిగి వ్యవసాయ పనులు ప్రారంభించక తప్పడం లేదు. నడిగూడెం, రామాపురం, చాకిరాల, రత్నవరం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లోకి వరద నీరు చేరింది. రామాపురం క్రాస్ రోడ్డు నుండి చాకిరాల వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న కల్వర్టు గుండా భారీగా వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. మండలంలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షానికి చెరువులకు నీరు చేరింది. ఇక చెరువుల కింద కూడా సాగు పనులు ముమ్మరం కానున్నాయి. భూగర్భ నీటిమట్టం పెరిగింది. రైతుల్లో ఆశలు చిగురించాయి.




## స్థంభం పడితే ప్రమాదమే

**అనంతగిరి జూలై 23 ప్రభాత వార్త:**



మండలంలోని త్రిపురవరం గ్రామంలోని 9వార్డు ఎస్సీ కాలనీలో కందుల నగేష్ ఇంటి ముందున్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఏర్పడింది.ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ఏర్పడుతుందోనని ప్రజలు భయాందోళన మధ్య జీవనం కొనసాగిస్తున్నారు.ఇప్పటికే విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.సమాచారం అందించిన విద్యుత్ అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.వీలైనంత త్వరగా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం తొలగించి,నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.సిమెంట్ స్తంభం మధ్యలో మొత్తం శిథిలావస్థకు చేరుకొని విరిగిపోయే ప్రమాదం అంచుల్లో ఉందని సూచిస్తున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కన్నా ముందే అధికారులు స్పందించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

## యూనిట్ అధ్యక్షుడిగా డాక్టర్ జాన్ పాషా

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**



నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యూనిట్ అధ్యక్షుడిగా డాక్టర్ జాన్ పాషా, కార్యదర్శిగా తేరాల ఉపేందర్ లు ఎంపికయ్యారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డి. విజయ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎంపికైన వారికి ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఇప్పటివరకు కార్యదర్శిగా పనిచేసిన ఈశ్వర్ సేవలను అభినందిస్తూ సత్కరించారు. కళాశాలలో గణిత అధ్యాపకు రాలిగా నియామకమై, ఉద్యోగంలో చేరిన తేజశ్రీని కళాశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే శ్రీధర్ మహేష్ కొల్లు శ్రీనివాస్ వీరన్న నాగరాజు నగేష్ తేజశ్రీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## చదువుతోపాటు నైపుణ్యం అవసరం.

**కోదాడ, జూలై 23, ప్రభాతవార్త:**

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఎంతో దోహదపడు తాయని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. బుధవారం స్థానిక పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల నందు కోదాడ, హుజూర్నగర్ రెండు డివిజన్ల పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల సైన్సు, గణిత ఉపాధ్యాయులు 36 మందికి రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు సందర్భంగా పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యార్థులకు చక్కటి గుణాత్మక విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలతో ల్యాబ్ ను ఏర్పాటు చేసిందన్నారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ల్యాబ్ లు దోహదం చేస్తాయన్నారు. జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్సు ఆసక్తిని పెంచి భావి భారత శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసిందన్నారు. రిసోర్స్ పర్సన్స్ కిషన్,ప్రశాంత్, రఘు లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ, హుజూర్నగర్ సైన్స్,గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వము చొరవ చూపాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ముందుగా విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. సుమారు 9000 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు ఉన్నాయన్నారు. మూడు నాలుగు సంవత్సరాలుగా బకాయి పెట్టడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పలు వసతి గృహాలు అద్దె భవనాల్లో చాలీచాలని సౌకర్యాలు నడుమ నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యా రంగంలో సమస్యలు తిష్టవేసిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులకు భారంగా తయారైందని అన్నారు.

## మండలంలో భారీ వర్షం

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**

మండలంలో భారీ వర్షం కురవడంతో జనం ఉపశమనం పొందారు. మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసి రహదారులన్నీ జలమయమయ్యాయి. వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి. మెట్ట పైర్లకు కురిసిన భారీ వర్షం ప్రాణం పోసింది. పత్తి, కంది, పెసర, మొక్కజొన్న, వేరుశనగ తదితర మెట్ట పంటలకు ప్రయోజనం కలిగింది. ఎండిపోతున్న తరుణంలో వర్షం ఉపశమనం కలిగించింది. భూమిలో తేమశాతం పెరిగింది. ఇక సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడంతో, వర్షాలు కురుస్తుండడంతో వానాకాలం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమయ్యారు. కరిగట్టు చేసి నాట్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత పది రోజులుగా ఎండ వేడిమి, ఉక్కపోతతో అల్లాడుతున్న జనానికి కురిసిన భారీ వర్షం ఊరటనిచ్చింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఉపశమనం పొందారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం గ్రామంలో పల్లె దావఖాన ఆధ్వర్యంలో బుధవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎం విజయ కుమారి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఈగలు పెరగకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. వర్షాలతో కొత్త నీరు చేరుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాలు మంజూరుకు డిమాండ్

**నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదని ప్రభుత్వము వెంటనే వేతనాలు మంజూరు చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. కంప్యూటర్ ఆపరేటర్లు, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీలు, ఏపీఓలకు రెండు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల వేతనాలు బకాయి పడ్డాయి అన్నారు. జూలై మాసం పూర్తికావస్తుందని పేర్కొన్నారు. నెలవారీగా వేతనాలు వస్తేనే కుటుంబాలు గడవడం కష్టంగా ఉన్న తరుణంలో మూడు మాసాలుగా బకాయి పడటం తో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నికల్ అసిస్టెంట్లకు సర్వీసును బట్టి ఒక్కొక్కరికి నెలకు 20వేల రూపాయల నుంచి 45 వేల రూపాయలు చెల్లిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు12,140 రూపాయలు చెల్లిస్తున్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు నెలకు 11,500 రూపాయలు చెల్లిస్తున్నారు. క్షేత్రస్థాయి లో ఉపాధి పనులు సక్రమంగా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ అధికారులకు నివేదికలను పంపడంతో పాటు మాస్టర్లు, ఎంబి లు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని

# ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

*బీబీనగర్, జులై 23 ప్రభాతవార్త:*

పెండింగ్ లో ఉన్న 8300 వేలకోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రవ్యాప్త బంధు పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా బందు విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లోకదాసు పవన్ మాట్లాడుతూ గత ఆరు సంవత్స రాల నుంచి 8300వేల కోట్ల స్కాలర్షిప్ పెండింగ్ లో ఉన్న వాటిని విడుదల చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గతపది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారం లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్ షిప్ లు విడుదల చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదన్నారు. తన మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ఎడారిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు దాని ఊసే ఎత్తడంలేదని, ఒకవైపు ప్రభుత్వపాఠశాల బలోపేతం చేస్తామంటున్న ప్రభుత్వం మరోవైపు ఎలాంటి అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నా రు. తెలంగాణ విద్యా సంస్థలు అంటేనే గురుకులం చెప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో



రోజుకు ఫుడ్ పాయిజన్ గురవుతున్న కనీసం అధికారులు పరామర్శించడం గాని సమీక్షి ంచడం కానీ జరపడం లేదని గురుకులాల మీద చాలా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు. అద్దె భవనాలు కూడా కిరాయి కట్టలేక యజమానులు తాళాలు వేసే పరిస్థితి ఉన్నది సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు నేర్పించాలన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాలకు బస్ సౌకర్యం లేక విద్యార్థులు నడుచుకుంటూ ఆటోలకు పాఠశాలకు వెళ్తున్నారని అన్నారు.మండలం లో ప్రభుత్వ విద్యారంగం బలోపేతంపై జిల్లా కలెక్టర్ విద్యార్థిసంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, మండల వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఉన్నత అధికారులను ఎమ్మెల్యేలను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బండారు భగత్, శశి,సాయి, ఫిరోజ్, వంశీ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మిగులు భూములను పేదలకు పంచాలి

*బీబీనగర్, జూలై 23 ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి, కూలీ పోరాటాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రారంభ సూచికగా సంఘం జెండాను నాగయ్య ఆవిష్కరించన అనంతరం కేరళ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులో ఒకరైన కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.. గత పాలకులు పది సంవత్సరాలు మాటలతో కాలమెల్లదీశారని విమర్శించారు. నేటి ప్రభుత్వము అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది వ్యవసాయ కార్మికులు పేదలు తమ నివాస ప్రాంతాల్లో సరైన పనులు దొరకక కనీస వేతనం అమలు జరగక నేటికీ వలసలు పోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్ రావ్ , మచ్చ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, యస్.డి ఉమర్, మేకల బాబు, బండారి శ్రీరాములు, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ సొమ్ము దళారులా పాలు

## .. ఇందిరమ్మ ఇల్లుల పేరుతో ఇసుక దోపిడి

*... బొమ్మలరామారం జులై 23 ప్రభాతవార్త :*

గంగమ్మ సొమ్ము దళారుల పాలవుతుంది ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దోపిడీ జరుగుతుంది. ప్రభుత్వం పేదలకు పేదింటి కల నెరవేర్చడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు స్వర్గీయ ఇందిరా గాంధీ పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏ గ్రామంలో అయినా మొదటగా ఎవరు ఇల్లు కట్టుకున్న యాటపోతును పట్టు వస్త్రాలు ఇస్తానని మాట ఇవ్వడంతో గ్రామాలలో పోటాపోటీగా ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే కొందరు నాయకులు ఇసుక దంద చేయడం కరెక్టేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి కొంత చేయూత నివ్వడం కోసం శామీర్పేట్ వాగు కాజీపేట మేడిపల్లి మర్యాల మైలారం వాగుల్లో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మూడు ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇవ్వాలని బొమ్మలరామారం తాసిల్దార్ ఆదేశాలు ఇవ్వగా అదే అదునుగా చేసుకొని కొందరు దళారు లు ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కట్టుకునే వారికి తహసిల్దార్ రాసిచ్చిన కాగితంతో యదేచ్ఛగా ఇస్కడంపులు ఏర్పాటు చేసుకొని ఇసుక మాఫియా చేస్తున్నారు. పేదలకు ఇళ్ల కోసం ఇచ్చిన ఇసుకను ఇలా దళారుల పాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు దళారులు అధికార పార్టీ అండదండలతో ఇసుక మాఫియా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దళారులు ఎక్కువ ఇసుక డాంపులు చేయడంతోటి కాజీపేట వాగులో ఇసుక లేకుండా పోయింది ప్రజలు వాపోతున్నారు. పునాదులు మరియు పై కప్పు వరకే ప్రస్తుతం ఇసుక సరిపోతుందని.మరలా కావాలంటే వాగులో దొరకని పరిస్థితి ఉంది అని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్.ఆలేరు ఎమ్మెల్యే ఇట్టి విషయంపై అటు మైనింగ్ అధికారులకు ఇటు మండల అధికారులకు ఇసుకడంపులు చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని విచారణ చేసి ఇసకడంపులు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.




# సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యండి

*ఆత్మకూరు(ఎం), జూలై 23 ప్రభాతవార్త:*

ఈ నెల 29న జరిగే సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల కమిటీ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా నాలుగవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న జరుగు వలిగొండ మండలంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు శాశ్వత కరువు నివారణ కోసం చేపట్టిన బస్వాపురం, గంధమల్ల చెరువులను గోదావరి జలాలతో నింపాలని, బిక్కేరు వాగు పై చేపట్టిన భీమలింగం కత్వ, బునాదిగాని కాలువ, మూసీ నది పై చేపట్టిన పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పీడర్ చానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలు మూసీ నదిని ప్రక్షాళన గత ప్రభుత్వం నిధులు కేటాయించకుండా పూర్తిగా నిరక్ష ్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వము త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, బత్తినీ నరేష్, ఎండి నయుం, సుల్తాన్ పురుషోత్తం, జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, యాస బుచ్చిరెడ్డి, గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, కల్వాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త



# నేడు తీన్మార్ మల్లన్న చే విద్యార్థులకు ఉచితంగా బూట్ల పంపిణీ

*బొమ్మలరామారం జూలై 23 ప్రభాతవార్త:*

బొమ్మలరామారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చే ఉచితంగా బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంఈఓ దాసరి రోజా రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 2,252 మంది విద్యార్థులకు ఈ బూట్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన బొమ్మలరామారం లోని ఉన్నత పాఠశాలలో చేపడుతున్నట్లు ఆమె చెప్పారు.

# అమలు కాని హామీలు ఇచ్చి రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్

*భువనగిరి రూరల్ జూలై 23 ప్రభాతవార్త :*



ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కిర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే రైతుల కు ఎలాంటి శరతులు లేకుండా 2 లక్షల రుపాయలు రుణమాఫీ మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రతి ఎకరానికి 15వేల రూపాయలు ప్రతి సరౌరానికి ఇస్తామని పదిరకాల రైతు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు క్వింటాలకు 500 బోనస్ చెల్లించాలని, రుణమాఫీ కాని రైతులకు 2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి.రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేలు రైతు భరోస,ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలని ఉన్నారు. నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక ।.శి అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేసి. సబ్సిడిపై రైతులకు వ్యవసాయ పరికరాలను అందించాలని,పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి ప్రాజెక్టు పూర్తి చేయాలని అన్నారు. రైతుల పేర్ల మీది రైస్ మిల్లర్లు ఒడ్లు కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, కాదూరి అచ్చయ్య, పట్నం శ్రీను, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

*చింతపల్లి,23జూలై,ప్రభాతవార్త:*
ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి)ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాల్లోభాగంగా బుధవారం చింతపల్లి మండల తహసీల్దార్ రమాకాంత్‌శర్మకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి నల్లగొండ జిల్లా నాయకులు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై యుఎస్‌పిసి ఆధ్వర్యంలో దశలవారీ పోరాటంలోభాగంగా మొదటిరోజు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఆగష్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, 23న
హైద్రాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల



ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని నూతన జిల్లాలకు డిఈవో పోస్టులు మంజూరుచేసి ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ రూపొందించి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీచేయాలని, ఉపాధ్యాయుల పెన్షన్ల వివిధ రకాల పెండింగ్‌బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలకు 5570 పియస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయినందున జివో 2,3,9,10లను రద్దు చేసి 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటుమార్గదర్శకాలను సవరించాలని, వివిద జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్‌లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టౌంటేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి జిల్లా నాయకులు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిధ కోట్ల యాదగిరి, యుఎస్‌పిసి మండల నాయకులు, టిఎస్‌యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి మునుగు ఆనందబాబు, సీనియర్ నాయకులు దొడ్డి సుందరయ్య, ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

*చింతపల్లి,23జూలై,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్రవ్యాప్త పాఠశాలలు, జూనియర్ కళాశాల బంద్ చింతపల్లి కేంద్రంలో విజయవంతం అయ్యిందని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శంశోద్దిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు




పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. గురుకులాలకు స్వంతభవనాలు నిర్మించాలని, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేసి ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని, నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి2020)తెలంగాణలో అమలుచేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించి విజయవంతం చేసిన విద్యాసంస్థలకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి జావీద్, సి హెచ్ ప్రవీణ్, పెనివల్లి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రీసెర్చ్‌కు ఎంపికైన ప్రశాంత్‌దేవకు సన్మానం

*కొండమల్లేపల్లి,23జూలై,ప్రభాతవార్త:*
నల్లగొండజిల్లా చందంపేట మండలం, పెద్దమూల అనే మారుమూల కుగ్రామానికి చెందినయేనిక ప్రశాంత్‌దేవ అంతర్జాతీయ ఖ్యాతిపొందిన అమెరికాలోని నార్త్ డకోటా స్టేట్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ రీసెర్చ్ అసిస్టెంట్‌గా వ్యవసాయ రీసెర్చ్‌కు ఎంపికైన సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాలకేంద్రం గెస్ట్‌హౌజ్‌లో వివిద సంఘాల నాయకులు యేనిక ప్రశాంత్‌ను, ఆయన తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి, అభినందించారు. కుగ్రామంనుంచి మొదలైన ఆయన ప్రస్థానం చింతపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యతో మొదలుపెట్టి నేడు అమెరికాలో రీసెర్చ్‌కు ఎంపికకావడంపట్ల కార్యక్రమంలో పాల్గొన్నపలువురు నాయకులు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా డా. యేకుల రాజారావు మాట్లాడుతూ పెద్దమూల వంటి మారుమూల గ్రామంనుంచి ప్రశాంత్ ఆమెరికావరకు చేరుకోవడం మనందరికీ గర్వకారణమని, ఇది కేవలం అతని వ్యక్తిగత విజయంమాత్రమే కాదని, కృషి, పట్టుదల ఉంటే



ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప ఉదాహరణ అని అన్నారు. యేకుల సురేష్ మాట్లాడుతూ ప్రశాంత్ ఉన్నతమైన అంచెలంచెలుగా ఎదిగిన ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణిస్తూ అనేక ఆర్థిక, సామాజిక అడ్డంకులను అధిగమించి ప్రశాంత్ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయ మన్నారు. యువత అతడిని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గురుకుల ఉపాధ్యాయుడు చేపూరి చెన్నయ్య మాట్లాడుతూ ప్రశాంత్ కేవలం ఉన్నత చదువులకే కాకుండా వ్యవసాయ పరిశోధనల్లో భాగస్వామ్యం కావడంద్వారా మన దేశ వ్యవసాయరంగానికికూడా మేలు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇది సమాజానికి అతడు అందించే గొప్ప సేవ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బల్లెం యువ చంద్రమౌళి, అడ్వకేట్ నూనె సురేష్‌లు మాట్లాడుతూ ప్రశాంత్ దేవ అంకితభావం, ధృఢ సంకల్పాన్ని కొనియాడారు. ప్రశాంత్ విజయంటప్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిబీమల పర్వతాలు, జాగటి జనార్ధన్, అన్నిమల్ల యాదయ్యలతోపాటు వారి కుటుంబసభ్యులు యశ్వంత్, సాయిశ్రీ, బంధువలు ఎర్ర వెంకటయ్య, మిత్రుడు వల్కి కోటేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం ప్రశాంత్‌దేవ పట్టుదల కృషికి దక్కిన గుర్తింపుగా నిలిచింది.

# సర్వే నెం. 190లో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అనుకూలం

*నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:*
నడిగూడెం మండలం రామాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 190లో, 2000 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, దీనిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని, నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. వ్యవసాయ కళాశాల ఏర్పడితే, రామాపురం గ్రామ అభివృద్ధితో పాటు , పరిసర గ్రామా ల ,యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం తో పాటు , విద్యా అవకాశాలు, నీటి వనరులు కల్పన , రోడ్డు రవాణా అభివృద్ధి, ఉన్న భూములకు విలువలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని వెంకటరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. భూమి సర్వే చేయించి వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా బాగుంటుందన్నారు. జాతీయ రహదారి 65 కు సమీపంలో వ్యవసాయ కళాశాల ఉంటుందన్నారు.




# కళాకారులకు డప్పుల బహూకరణ

*కొండమల్లేపల్లి, 23జూలై,ప్రభాతవార్త:*



గుమ్మడవల్లి గ్రామంలో కళాకారుల సోదరులకు స్వంత ఖర్చులతో సుమారు 16డప్పులను దాత బచ్చనబోయిన శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంతులు, పరమేష్, రాము, రమేష్, కిరణ్, గోవర్ధన్, ఆనంద్, లాలయ్య, అంజయ్య, లింగం, బుచ్చయ్య, పెత్రయ్య, యాదయ్య, ముత్యాలు, ఈద్దయ్య, ప్రభాకర్, స్వామి, పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

*చండూరు,23జూలై,ప్రభాతవార్త:*



రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వం నిరంతరం అర్హులైన పేదలకు అందిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక భవాని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజా పాలనలో భాగంగా అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇల్లు, అదేవిదంగా నూతన రేషన్‌కార్డులు మంజూరు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదిసంవత్సరాలలో ఏనాడు రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని, అర్హులైన పేదలకు ఇండ్లుకూడా మంజూరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర్‌రావు, డిప్యూటితహసీల్దార్ నిర్మల, ఎంపిడివో బి. యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు, తలారి నరసింహ, నలపరాజు రామలింగయ్య, మాజీ మున్సిపల్‌వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, పార్టీ జిల్లా నాయకులు డా. కోడి శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, నాయకులు పంతంగి గిరిగౌడ్ కడారి లక్ష్మణ్ యాదవ్, రాచమల్ల మణిపాల్‌రెడ్డి, కారింగు రామ్మూర్తి, గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య, బొమ్మరబోయిన సైదులు, మేకల వెంకన్న, బురకల ఎలక్షన్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..

# ఆగ్రో రైతు సేవా కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

*మునుగోడు జూలై 23 ప్రభాత వార్త*



ఎరువుల విక్రయాలలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని 2 ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాంలోని ఎరువుల స్టాకును, అమ్మిన ఎరువుల బిల్లులు ఇతర దస్త్రాలు, నిలువ ఉన్న ఎరువుల వివరాలను పరిశీలించారు. ఆగ్రో సేవా కేంద్రం2 తనిఖీ లో 444 బస్తాల యూరియా రాగా, గోడౌన్ స్టాకుకు అమ్మిన స్టాకుకు సుమారు 150 బస్తాల వ్యత్యాసం వచ్చిందని ఈ వ్యత్యాసానికి గల కారణాలను ఆయన విశ్లేషించగా ఆగ్రో రైతు సేవ కేంద్రం యజమాని వివరాలను సమర్పించ లేకపోయారు. దీంతో ఎరువుల అమ్మకంలో నిరక్ష్యంగా వ్యవహరించినందుకుగాను ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం తక్షణమే ఆగ్రో రైతు సేవ కేంద్రం2 ఎరువుల లైసెన్స్‌ను సస్పెండ్ చేసి, 6 ఏ కేసు నమోదు చేస్తున్నట్టు వెల్లడించారు. వెంటనే ఎరువుల విక్రయాన్ని నిలిపివేయాలని, గోడౌన్ లో ఉన్న ఎరువుల స్టాక్ మొత్తాన్ని సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సీనియర్ అధికారులతో పాటు, మండలాల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, నిరంతరం ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల విషయంలో ఎవరు ఎలాంటి అక్రమాలకు పాల్పడకూడదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారిని పద్మజ, ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్, ఇంచార్జ తహసిల్దార్ నరేష్ ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కట్టంగూర్, జూలై 23, ప్రభాతవార్త,

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్య క్రమాలలో భాగంగా ఈరోజు కట్టంగూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ కి వినతిపత్రం అందజేశారు. విద్య ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని యూఎస్పిసి జిల్లా నాయకులు డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం.మురళయ్య గార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయు లుండేలా చర్యలు తీసు కోవాలని, 40 మంది విద్యార్థులున్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు .అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పి.ఆర్.సి నివేదికను వెంటనే తెప్పించుకొని జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను



పునరుద్ధరించాలని, కెజిబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని, అశాస్త్రీయంగా ఉన్న గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని మున్నగు 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ గారి ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి అందజేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండలం యుఎస్పిసి నాయకులు టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.క్రిష్ణ, డిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.వీరస్వామి, జిఎం.ఫిరోజ్, పి.మాణిక్యం, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## ఉరుమడ్లలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

చిట్యాల రూరల్, జూలై 23, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూశాం. కానీ ఇప్పుడు కార్డులు వచ్చాయి. మాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు, డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు" తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పల్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి, నడిమిపల్లి గోపాల్, ఎలిమినేటి హరిప్రసాద్, మేడబోయిన శ్రీను, అనంతుల శంకర్, బోయ స్వామి, జనపాల గోపాల్, జనపాల జానయ్య, మర్రి అశోక్, అంతటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ రవీందర్

కట్టంగూర్, జూలై 23, ప్రభాతవార్త,



యువత గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై మునుగోటి రవీందర్ సూచించారు. డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో జిల్లావ్యాప్తంగా ఆరు నియోజకవర్గాలు, 25 మండలాల వ్యాప్తంగా నిర్వహించనున్న యువ చైతన్య యాత్ర పోస్టర్ ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.సమాజ మార్పు కోసం, డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ మోసాల బారిన పడకుండా యువతలో చైతన్యం నింపేందుకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్, నాయకులు గంట మల్లేష్, కక్కిరేణి స్వామి, సూరారపు విగ్నేష్ ఉన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

డిండి,జూలై 23, ప్రభాతవార్త,



డిండి మండల గ్రామ సరిహద్దుల్లో ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం మేరకు డిండి సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ వారి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి తెలిసిన వివరాల ప్రకారం బుధవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా కందుకూరు శివారులో ట్రాక్టర్, చెరుకుపల్లి గ్రామ శివారులో రెండు ఇసుక ట్రాక్టర్లు ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా మేము అట్టి వాటిని పట్టుబడి చేసి కేసులు నమోదు చేయనైనది. అట్టి ట్రాక్టర్స్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా జరిపిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిండి సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

కట్టంగూర్, జూలై 23, ప్రభాతవార్త,



కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం అనారోగ్యంతో మృతిచెందగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పరమానందం మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన వెంట నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, వడ్డే సైదిరెడ్డి, పెద్ది బాల నరసింహ గౌడ్, గుర్రం గణేష్, దేవరకొండ నరేష్, మాజీ సర్పంచి ముప్పిడి యాదయ్య, అక్కెనపల్లి అయ్యప్ప, గద్దపాటి యాదగిరి, నరసింహ, పోగుల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## సమయపాలన పాటించని బండపాలెం కార్యదర్శి

నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు

సహచార హక్కు చట్టంలో నోటీస్ బోర్డ్ లో కనిపించని అధికారుల పేర్లు



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 23** కేతేపల్లి మండలం బండ పాలెం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించడం లేదని గత కొంతకాలంగా ఆ నోట ఈ నోట వినిపిస్తున్నాయి, ఇంటికి సంబంధించిన బిల్లులు నల్ల బిల్లులు కడదామని వస్తే గ్రామపంచాయతీకి తాళం వేసి ఉంటుంది, రెండు సంవత్సరాల నుండి నోటీస్ పోటీలో అధికారుల పేర్లు గ్రామ పంచాయతీకి సిబ్బంది పేర్లు కల్పించడం లేదు, కాలనీలో నిత్యం వీధిలైట్లు వెలుగుతున్నాయి, కొన్నివాడల్లో వీధిలైట్లు వెలగడం లేదు, నిత్యం వెలుగుతున్న వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు,దీని గురించి అధికారులకు కంప్లైట్ చేద్దామన్న నోటీస్ బోర్డ్లో అధికారుల పేర్లు కనిపించడం లేదు, తక్షణమే అధికారులు వీరిపై తగు చర్యలు తీసుకోవాలని బండ పాలెం ప్రజలు కోరుచున్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు

**డిండి, జూలై 23, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ చత్రూ నాయక్ ఆధ్వర్యం లో బుధవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి శంకర్ నాయక్ హాజరై సమావేశంలో గ్రామ పంచాయతీ పారిశుధ్యం పై, గ్రామపంచాయతీ అవార్డ్స్ పై, ఈజీఎస్ పనుల పురోగతిపై, ఓటర్ జాబితా పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ వెంకన్న, గ్రామపంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డుకు సైడ్ బర్మ్స్ వేయాలి

చిట్యాల రూరల్, జూలై 23, ప్రభాతవార్త:



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మ్స్ (మట్టి) వేయకపోవడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ చిన్నారులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగత మూడు నెలల క్రితమే రోడ్డు నిర్మాణం పూర్తయింది. కానీ ఇప్పటికీ ఇరువైపులా బర్మ్స్ వేయలేదు. దీంతో విద్యార్థులు ఉపాధ్యాయులు రాకపోకలు కొనసాగించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సైడ్ బర్మ్స్ వేయుం చాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సీమ వెంకటేశం, బొడిగె లింగస్వామి, సగ్గాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

**చిట్యాల, జులై 23, ప్రభాతవార్త**



పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కున్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న మల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బొబ్బిల రాంరెడ్డి, ఇబ్రహీం, బూరుగు కృష్ణ, పాల శివ, గంగాపురం గణేష్ తదితరులున్నారు.

# మునుగోడు దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన మునుగోడు శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి

*నల్గొండ( గట్టుప్పల్) ప్రభాతవార్త జూలై 23*

బుధవారం మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మునుగోడు నియోజక వర్గంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి ప్రారంభ మవుతున్నదని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్య క్రమాల పై ప్రత్యేకంగా సమీక్షించాలని, నియోజక వర్గ అభివృద్ధికి నియోజక వర్గాన్ని దత్తత తీసుకోవాలని ఎం ఎల్ ఏ జిల్లా కలెక్టర్ తో కోరారు. గట్టుప్పల్ మండలంలోఇంకా కొన్ని గ్రామాలను చేర్చాల్సి ఉందని, అదేవిధంగా మండలంలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, మౌలిక వసతులు లేవని వాటన్నిటిని పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించాలని కోరారు. ప్రత్యేకించి మునుగోడు నియోజకవర్గంలో విద్య ,వైద్యంపై ఎక్కువ దృష్టి పెట్టాలని , నియోజక వర్గంలో చిన్న చిన్న కారణాల వల్ల కొంతమంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, అందువల్ల ఈ సమస్యలను పరిష్కరించాలని, ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అడిగిన వారందరికీ తమ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఇస్తున్నామని,కార్డులు



రాని వారు దరఖాస్తు చేసుకోవాలని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో ఎక్కడా లేదని, తమ ప్రభుత్వం పెన్షన్లతో పాటు, రుణమాఫీ చేశామని, చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదు కుంటామని తెలిపారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రేషన్ కార్డులు, సన్న బియ్యం చారిత్రాత్మక పథకాలని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఇంకా చాలామంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అవసరం ఉన్నాయని, చిన్న చిన్న కారణాలవల్ల అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు రాలేదని, ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్క రించాలని కోరారు. అలాగే నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి పై దృష్టి సారించాలని, నియోజక వర్గంలో ఫార్మా కంపెనీలు రాకుండా చూడాలని, విద్య, వైద్యం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించడమే కాకుండా, గట్టుప్పల్ మండల కార్యా లయాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డులు రానివారు దరఖాస్తు చేసుకుంటే విచారణ చేసి మంజూరు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యంలో అక్రమాలకు పాల్పడవద్దని, సన్న బియ్యం వచ్చిన తర్వాత రేషన్ షాపులపై ఒత్తిడి పెరిగిన దృష్ట్యా కొత్త షాపుల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పాపిస్తామని చెప్పారు. భూ భారతి ద్వారా రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 12లోగా పరిష్కరిస్తామని, గట్టుప్పల్ మండలంలో సాదా బైనామాల దరఖాస్తులు ఎక్కువగా ఉన్నా యన్నారు. రైతులు వరితో పాటు, ప్రత్యమ్నాయ పంటలు వేసుకోవాలని కోరారు. డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం**

**నల్గొండ టౌన్ జులై 23, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్క రించాలని,రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పివైఎల్ ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బందు పిలుపు సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యాసంస్థలను బంద్ నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఇన్చార్జి ఇందూరు సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే పవన్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వి చారి మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం లో విద్యారంగ సమస్యలను విస్మరించి నట్టుగానే, రేవంత్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని, కనీసం విద్యాశాఖ కి మంత్రిని కూడా కేటాయించకుండా విద్యపై తమ చిత్తశుద్ధి ఏంటో నిరూపించు కుంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎన్నో గురుకుల, ప్రభుత్వ




పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, మరోవైపు ఫుడ్ పాయిజనింగ్ అయ్యి ఎంతో మంది పిల్లలు మరణిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కనీసం టాయిలెట్ సదుపాయాలు లేక విద్యార్థినిలు తీవ్ర అవస్థలకు గురవు తున్నారని, రూ. 8,000 కోట్ల రూపాయల స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు విడుదల కాకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు ఫీజులు కట్టుకోలేక చదువుని మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇన్చార్జి ఎంఈఓ, డిఈఓ లు ఉన్నారని, ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులు ఖాళీలు ఉన్న భర్తీ చేయడం లేదని అన్నారు. మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి వేల కోట్లు ఖర్చు చేస్తూనే మరోవైపు 200 కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలో నిర్వహించిన ప్రభుత్వం రేపటి భవిష్యత్తు అయిన విద్యార్థుల జీవితాల కోసం ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని విద్యా రంగంపై దృష్టి కేంద్రీకరించాలని, గురుకులా లన్నింటికీ సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి శిథిలావస్థకు చేరిన బిల్డింగ్లను కూల్చి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, పిడిఎస్యు పోలే వెంకటేష్, లోకేష్, తుళ్లూరి ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, భరత్ ఏఐఎస్ఎఫ్ నాయకులు గాదే సూర్య తేజ్, మహేష్, మధుకర్, వంశీ, సోయల్ మురళి, ప్రభాకర్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, జూలై 23 ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాలసంఘం ఛైర్మన్ మారగోని యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డుసభ్యులు కాటం సత్తయ్య, ఖాజాపాషా యదులు, నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి శంకరయ్య, ఉంగరాల పటేల్, చింతకింది వెంకటేష్, వీరమల్ల మల్లేష్, మేడి కృష్ణ, మేడి రాజు, గోలి నరేష్, గోలి అరవింద్, అరూరి శివ, మేడి సాయి, ఐతపాక రమేష్, బైకాని స్వామి యాదవ్, మంకాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఎన్నికల పై అవగాహన

*హాలియా, ప్రభాతవార్త, జూలై 23:*



విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆకాంక్ష ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, క్రీడలు, సాంస్కృతిక, పర్యావరణ విభాగాలకు విద్యార్థులు పోటీలో నిలబడ్డారు. పోలింగ్ ఆఫీసర్ బూత్ ఏజెంట్లు మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించు కున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికల నిర్వహించి బుధవారం లెక్కింపు చేపట్టారు. ఎన్నికల్లో కెప్టెన్ గా మణికంఠ, వైస్ కెప్టెన్ శివకుమార్, క్రీడలు రాఘవ, సాంస్కృతిక ఇస్మాయిల్, సాహిత్య విభాగంలో తనుశ్రీ లు గెలుపొందగా వారిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# పాఠశాల, కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి

*నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.*

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 23నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఆమె నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నాగార్జున సాగర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాల వద్ద 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎం జె పి బిసి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను సందర్శించిన సందర్భంగా పాఠశాల, కళాశాలలోని సమస్యలను కళాశాల యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ చేయడం, ఆ తదుపరి డిగ్రీ కాలేజ్ కావటం, తిరిగి బీఈడీ కళాశాల మంజూరు కావడం వల్ల ప్రస్తుతం



ఉన్న తరగతి గదులు సరిపోవటం లేదని, అంతే కాక బీఈడీ కళాశాలకు ప్రత్యేకించి నూతన భవనాలను మంజూరు చేయాలని, డిగ్రీ కళాశాలకు ఆదనపు తరగతి గదులు కావాలని, ప్రస్తుతమున్న తరగతి గదులకు మరమ్మతులు, టాయిలెట్స్ కావాలని జిల్లా కలెక్టర్, ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పాఠశాల, కళాశాలలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఇందుకు పూర్తి వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలోని విద్యార్థుల సంఖ్య, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెదవుర స్పెషల్ ఆఫీసర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ, బి రెసిడెన్సియల్ పాఠశాలల ఆర్సిఓ స్వప్న, ప్రిన్సిపల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతు కుటుంబాన్ని హింసించడం ప్రజాస్వామికం

## బీఆర్ఎస్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు

*నేరేడుచర్లజూలై 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన నిరుపేద రైతులను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి హింసించడం ప్రజాస్వామికమని బి ఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, బుధవారం పోలీస్ చేతిలో దెబ్బలు తిన్న బాధిత రైతులు సంకలబుద్ధి శీనయ్య యాదవ్, అతని భార్య కళమ్మ, కొడుకు నవీన్ యాదవ్ లు బీఆర్ఎ ఎస్ పార్టీని ఆశ్రయించగా పార్టీ అండగా నిలిచి బుధవారం వారిని పరామర్శించిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ ఐ సివిల్ మ్యాటర్ లో జోక్యం చేసుకోని నివారణ పేరుతో పోలీస్ స్టేషన్ కు తీసువచ్చి వారిని నడవలేని విధంగా కొట్టడం బీఆర్ఎస్ పార్టీ తీవ్రవంగా ఖండిస్తున్నామని, విచారణ చేసి ఎస్ఐ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని కల్లూరు శివారులో గల 66.సర్వేనెంబర్ లోని



భూమిలో 35 సంవత్సరాల నుంచి సేద్యం చేసుకుంటున్న పేద రైతు కుటుంభంపై ఖబ్జాకోరులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కన్నువేసి ఆక్రమంగా పేద రైతులను ఇబ్బందులకు గురి చేస్తు అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. పోలీసుల పేద కుటుంబమైన వారిపైన దాడి చేయడం సమంజసమా అని ప్రశ్నించారు, చట్టం ప్రకారం 12 సంవత్సరాలు ప్రభుత్వ భూమిలో సేద్యం చేసుకొనే వారికి యజమాన్యపు హక్కు కూడా ఉంటుందని, దీనికి తగినట్లుగా అధికారులు కూడా పేద రైతులకు పట్టాలు ఇప్పించే విధంగా బాధ్యతలు తీసుకోవాలని కోరారు. దొంగలకు సద్దులు మోసే నిధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపైన ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేద రైతులకు పట్టాలి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, గతంలో రేషన్ బియ్యాన్ని దొంగదారి పట్టించిన అక్రమార్కుల మాటలు విని పేద రైతు కుటుంబాన్ని హింసించడం సరికాదని, వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అభూమిని నమ్ముకొని సేద్యం చేసుకుంటున్నామని, తమని కొంతమంది కాంగ్రెస్ నాయకులు అపొలాన్ని అమ్మమని కోరగా మీము బ్రతికేది దీనిపైనే అని, అమ్మి మెము ఎటుపోవాలని ప్రశ్నించగా అప్పటి నుండివారిపైన అక్రమ కేసులు భనాయిస్తూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ అసభ్య పదాజాలాలతో దూచిస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు,ఎస్ఐ పై వెంటనే చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరిబండి సురేష్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూల సైదులు, యల్లబోయిన లింగయ్య, చిల్లేపల్లి సహకార సంఘంమాజీ చైర్మన్ అనంతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు,బి ఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్,సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



*నేరేడుచర్లజూలై 23 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, విద్యాశాఖ మంత్రిని త్వరగా నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపైన సవతి తల్లి ప్రేమ చూపకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, పరిక భరత్ పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, ఉబ్బపల్లి సైదులు షేక్ నాగుల్ పిడిఎస్ యునాయకులు మాతాంగి విజయ్, షేక్ సయ్యద్, సందే భవన్ , సయ్యద్ హుస్సేన్ లు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

*నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 19మంది లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీముఖారక్ చెక్కులను బుధవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురిగి సైదులుపంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, కొణతం చిన్నవెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మత్స్యకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, మాజీ సర్పంచ్ లుఆకారపు వెంకటేశ్వర్లు. చింతమళ్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు. నాయకులు శ్రీనివాస రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ

*నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త*

నేరేడుచర్లమండలం పులగంబండ తండా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వంలో నోట్ పుస్తకాలు పెన్సిల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిత్రంవిశ్వనాథం, కె సూరిబాబు, కొణతంఆదిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలిశెట్టి శ్రీదర్, ఉపాధ్యాయులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ్ సైన్యం తెలంగాణ లోగో ఆవిష్కరణ

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చే సే నిమిత్తం రూపొందించిన ఉత్తమ్ సైన్యం తెలంగాణ లోగోను బుధవారం హైద్రాబాద్‌లో మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా




పలువురు నేతలు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సూర్యాపేట జిల్లాలో అమలు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని ప్రతి గడపకు తెలియజేసే విధంగా సోషల్ మీడియా ఛానల్ పని చేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉత్తమ్ సైన్యం తెలంగాణ వ్యవస్థాపకులు ఈడ్పుగంటి మోహన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్‌పాషా,నాయకులు సమ్మెట సుబ్బరాజు,బొడ్డు గోవిందరావు,గంజి శివ,నామని చంద్రశేఖర్,నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

*నేరేడుచర్లజూలై 23 ప్రభాతవార్త*



వ్యవసాయ పొలంలోని విద్యుత్ మోటర్ ను ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన బుధవారం నేరేడుచర్ల మండలంలో పెంచికల్ దిన్న గ్రామంలో జరిగింది జరిగింది. ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన నగిరి శ్రీను (57) తన వ్యవసాయ పొలంలోని నారుమడికి యూరియా చల్లి నీరు పెట్టేందుకు తెల్లవారుజామున లేచి వెళ్లాడు. ఆ సమయంలో వాగుపైన అమర్చి ఉన్న తన విద్యుత్ మోటర్ ఆన్ చేస్తున్న క్రమంలో మోటర్ కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు నగిరి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*గరిడేపల్లి,జూలై 23, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీఆధ్వర్యంలో బుధవారం గరిడేపల్లి తహాసిల్దార్ బండ కవిత కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యుఎస్ పి సి జిల్లా నాయకులు రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె బాల సైదిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తహసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.అన్ని రకాల పెండింగ్ బిల్లులను, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు.పి.అర్.సి నివేదికను వెంటనే తెప్పించుకొని 2023 వ సంవత్సరం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని కోరారు. దీంతోపాటు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలన్నారు. కేజీబీవీ,సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని,అశాస్త్రీయంగా ఉన్న గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి కోశాధికారి కిషోర్ బాబు నాయకులు పిట్ట వీరస్వామి కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్లు విధులు బహిష్కరణ

*హుజూర్ నగర్ రూరల్, జులై 23, ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయాలలో పనిచేస్తున్న ఈపంచాయతీ , ఆర్బిఎస్ఏ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు కోరారు . మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు బుధవారం విధులు బహిష్కరించి సమ్మె చేసారు. ఎంపీడీఓ లావణ్య కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని ఈపంచాయతీఆర్జిస్ఏ కంప్యూటర్ ఆపరేట ర్లకు రూ.22,750 వేతనంగా ఇచ్చేవారని ఈ ఏడాది జనవరి నుంచి కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ ద్వారా వేతనాలు క్లస్టర్ జిపి ల ద్వారా ఇస్తున్నారని తెలిపారు . గతంలో పొందిన రూ.22750 వేతనం కి బదులుగా రూ.19500 మాత్రమే తమ వేతనంగా ఇస్తున్నారని వాపోయారు . 2015 నుండి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు ఇంతవరకు ఉద్యోగ భద్రత కాని, ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వేతనాలు తగ్గించి ఇవ్వడం వలన ఆర్థికముగా నష్టపోతున్నామని వాపోయారు .పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని బాణోతు ప్రసాదు , సాయి లక్ష్మి , గోపి సాయినాథ్ డిమాండ్ చేశారు . .

## బాలికలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి .. సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త*

చదువుకునే బాలికలు, యవతులు రాజ్యాంగం ద్వారా కల్పించిన రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ



చౌహాన్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడు తూ టెన్త్, ఇంటర్ చదివే బాలికలు ఈ వయసులో తీసుకునే నిర్ణయాలు, తప్పులు జీవితాలను ప్రభావితం చేస్తాయన్నారు.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ విషయంలో ధైర్యంగా ఉండి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి రక్షణ పొందాలన్నారు. ఈ వయసులో ఆకర్షణకు గురై మాయమాటలు చెప్పి లోబరుచుకునే కొంతమంది పట్ల జాగ్రత్తగా ఉండి మంచి లక్ష్యంతో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ, పురుష భేదంతో లింగ వివక్షత చూపడం రాజ్యాంగంలోని 53వ నిబంధన చట్టప్రకారం నేరమన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా బాలికల విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను అందిపుచ్చు కొని రాణించాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల విషయంలో బాలికలు అవగాహన కలిగి ఉండి వాటి బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు,ఏజిపి బానోతు సురేష్,ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ రహనాబేగం,న్యాయవాదులు సైదాహుస్సేన్,ఉదారి యాదగిరి, బుడిగె నరేష్,ఏఎస్ఐ బలరాంరెడ్డి, ఉపాధ్యాయినిలు, పోలీస్‌శాఖ, న్యాయశాఖ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

. త్రిపురారం. ప్రభాతవార్త:
విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ప్రతి విద్యార్థికి అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థి సంఘాలు బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక కంపాసాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లుకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళి క వసతుల కల్పనతోపాటు, వాటి అభివృద్ధికి నిధులు కేటాయించడం పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్, ఎయిడెడ్ పాఠశాలలకు నిధులు,మెస్, కాస్మోటిక్ చార్జీల, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాల నిర్మాణంతో పాటు కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న



భోజనం అందజేయడం, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అ శాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలన ను మార్చాలన్నారు. జాతీయ విద్యా ప్రణాళిక 2020 తెలంగాణ లో అమలు చేయవద్దని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రధానా చార్యులు, అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సంఘం నాయకులు వర్షిత్, కార్తిక్, నాగరాజు, శివ,అరవింద్ సాయి,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీస్ ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

త్రిపురారం.ప్రభాతవార్త:
ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి ఖా ళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యు.ఎస్.పి.సి ) డిమాండ్ చేసింది. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దశల వారి పోరాటంలో భాగంగా తాసిల్దార్ గాజుల ప్రమీలకు తమ డిమాండ్ ల తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు కట్ల మధుసూదన్, జొన్నలగడ్డ సైదులు, హనుమా నాయక్, తదితరు లు మాట్లాడుతూ పదోన్నతి, బదిలీల షెడ్యూల్ ని వెంటనే విడుదల చేసే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించి, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవి డిప్యూటేషన్ లను వెంటనే రద్దు చేయాలని,అర్హత లేని జిల్లా విద్యాశాఖా ధికారులను వెంటనే తొలగించి నూతన జిల్లాలకు జిల్లా విద్యాశాఖా ధికారుల పోస్టులను, ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ డిఇఒ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. గురుకులాల టైం టేబుల్ ను సవరించడంతోపాటు,



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులసమస్యల పరిష్కారం, జీవో 2,3,9,10 లను రద్దుచేసి జీవో నెంబర్ 11,12 ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు 5,5 71 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరి చేయాలన్నారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతి కరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, హరి, వెంకన్న, కొండల్, దయాకర్ , వెంకట్రాం, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ గ్రీవెన్స్ డే ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. జూలై 23 ప్రభాతవార్త:



విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25న ఉదయం 10 గంటలకు స్థానిక డివిజనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే విద్యుత్ గ్రీవెన్స్ డే ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసాచారి అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సాగర్, పెద్దవూ ర, హాలియా, నిడమనూర్, తిరుమలగిరి, అడవిదే వు లపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ పట్టణ వన్, టూ, గ్రామీణ ప్రాంతాని కి చెందిన వివిధ రకాల విద్యుత్ వినియోగదారులు తా ము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ వినియోగదారుల ఫోరంలో వ్యక్తిగతంగా ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యుత్ వినియోగదారుల ఫోరంఆధ్వర్యంలో నిర్వహించే గ్రీవెన్స్ డే లో విద్యుత్ సరఫరాలో తరచువచ్చు అంతరాయములు, హెచ్చుతగ్గులు, విద్యుత్ మీటర్, బిల్లుల సమస్యలు, నూతన సర్వీసుల జారీలో ఆలస్యం, నిరాకరణ, యజమాని పేరు,బదిలీ, సర్వీస్ లో మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, విద్యుత్ నియంత్రికల మార్పిడి, బకాయిల చెల్లింపు తదితర విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏ సమస్యలైనా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాలకు లోబడి తగు విచారణ జరిపి సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఏఈ ఎన్. రవీందర్ రెడ్డి. సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకై ప్రత్యేక దృష్టి సారించండి

### కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న యాదవ్

మిర్యాలగూడ. జూలై 23 ప్రభాతవార్త:
ప్రస్తుత వానకాలం సీజన్ లో పరిసరాలు పరిశుభ్రత పాటించకుండా పారిశుధ్యం లోపించడంతో అంటూ వ్యాధులు ప్రబ లే ప్రమాదం ఉన్నందున ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణకాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు తమ వార్డు సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో వర్షపు నీరు, ఓపెన్ డ్రైనేజీ, మురుగు నీరు నిల్వ ఉండటంతో తాగునీరు కలుషితమై ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. దీంతో డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి, దోమలు వృ ద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.



మిర్యాలగూడ వార్త

# డ్రైనేజీ కాల్వలు విస్తరించాలి. 47 వార్డ్ ఇంచార్జ్ అలీమ్

మిర్యాలగూడ. జూలై 23 ప్రభాతవార్త



పట్టణం లోని ఇస్లాం పురం, డాక్టర్స్ కాలనీల్లో డ్రైనేజీ కాల్వలను విస్తరించాలని 47 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి ఎండి అలీమ్ కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. జనాభా విస్తీర్ణం పెరిగి 30ఏండ్ల క్రితం నిర్మించిన మురుగు కాల్వల్లో నీరు నిండి రోడ్ల పై పారుతోందని తేలికపాటి వర్షం కురిసిన వీదులన్నీ జలమయం అవుతున్నాయన్నారు. ఇప్పటికి అయినా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్ ఎదురు వీధి నుంచి అమృతం విగ్రహం వరకు సైడ్ కాల్వలు విస్తరించి వరద నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

మిర్యాలగూడ. జూలై 23ప్రభాతవార్త:




విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు సైదా నాయక్, కాశి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తక్షణమేపెండింగ్ లో ఉన్న 8600 కోట్ల స్కాలర్షిప్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కిరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విష్ణు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వదుడ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ప్రసన్న ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మనీ అనిల్ రఘు అఖిల్ బన్నీ సమీర్ కిరణ్ కళ్యాణ్ సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు

# బాలికల గురుకులంలో మొక్కలు నాటిన మధన్మోహన్

చౌటుప్పల్, జూలై 23 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ మల్టిపుల్ జెఎల్టి కో-ఆర్డినేటర్ లయన్స్ పిఎంజెఎఫ్గా ప్రమాణ స్వీకారం చేసి తొలి సారిగా చౌటుప్పల్కు వచ్చిన రేపాల మధన్మోహన్కు చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం జరిగిన సభలో విద్యార్థినీలకు కాంకెట్టి భాస్కర్గుప్తా సమకూర్చిన డిక్షనరీలు పంపిణీ చేశారు. తిరందాసు జగన్ కుమారుడు తిరందాసు అశ్రిత్ జన్మదినం సందర్భంగా అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదానం చేయగా మధన్మోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో

## అందరికీ ఆదర్శం లక్ష్మీ సెహగల్



*గరిడేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*

దేశ చరిత్రలో నిలిచిన సంఘ సేవకులలో అరుదైన మహిళ కెప్టెన్ లక్ష్మీ ్మ సెహగల్ ఒకరని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి పేర్కొన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సుందరి బిక్షమయ్య భవన్ లో స్వర్గీయ కెప్టెన్ లక్ష్మీ ్మ సెహగల్ 12వ వర్ధంతిని ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకురాలు రాజ్యసభ సభ్యురాలు భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ కెప్టెన్ లక్ష్మీ ్మ సెహగల్ ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. చిన్నతనంలోనే సహగల్ విదేశీ వస్తు బహిష్కరణ, మద్యపాన నిషేధం వంటి జాతీయ పోరాటాలలో పాల్గొన్నారు అని తెలిపారు. ఎంబిబిఎస్ చదివిన ఆమె 1940లో సింగపూర్ వెళ్లి అక్కడ భారతీయ నిరుపేదల వాడలో వైద్యశాల స్థాపించి స్థానికంగా ఉన్న భారతీయ కార్మికులకు సేవలందించారని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితురాలైన సహాగల్ స్వాతంత్ర ఉద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ మహిళ దళాల్లో చేరి కెప్టెన్ హోదా పొందారని తెలిపారు. ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలోని ఝాన్సీ రెజిమెంట్ ఎక్కు సేహగల్ ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. స్వాతంత్రం అనంతరం ఆలిండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐద్వా) ఉపాధ్యక్షురాలుగా సమాజ సేవకు పాటుపడ్డారు. 1971లో సిపిఎం తరపున రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1998లో పద్మ విభూషణ్ పురస్కారాన్ని పొందారని, వామపక్షాల మద్దతుతో 2002లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో అబ్దుల్ కలాం పై పోటీగా ఆమె బరిలోకి దిగారని తెలిపారు. సమాజానికి అందించిన ఆమె సేవలను చరిత్ర మరిచిపోదని అందరూ లక్ష్మి ్మ సహగల్ ను ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో పాలు పంచుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో భూతం సరిత, ఎల్లావుల పిచ్చమ్మ, గుండు నాగమణి, ఎగ్గడి విజయ, బండారు జ్యోతి, బండారు వీర నాగ, జుట్టుకొండ సక్కుబాయమ్మ, ధరావతు నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు....

*నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త*

యూరియాను కృతిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే డీలర్ల



లైసెన్సు రద్దు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేసీ చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహుజూర్ నగర్ డివిజన్ వ్యవసాయ సహాయసంచాలకులు రవి హెచ్చరించారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని పద్మా పర్టిలైజర్ దుకాణంను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి యూరియా స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు నిబంధనలకు లోబడి వ్యాపారం చేసుకోవాలన్నారు. ఎవరైన వాటిని అధిగమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయని. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. దాశలా వారీగా యూరియా అందుబాటులో ఉంటుంది కాబట్టి రైతులెవరు ఒకటేసారి యూరియాను నిల్వ పెట్టకోవాల్సి న అవసరం లేదని, ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు తీసుకవెళ్లాలని రైతులను కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జావిద్, దుకాణ యజమానులు తదితరలు ఉన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

*గరిడేపల్లి, జూలై 23, ప్రభాతవార్త*



:కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్స్ ను పాలకులు వెంటనే రద్దు చేయాలని గరిడేపల్లి భావన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గరిడేపల్లి లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే ఏ ఒక్క లేబర్ కోడ్ ను కూడా అమలు చేయొద్దని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధపడటం దురదృష్టకరమన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో కార్మికులంతా ఏకతాటిపై నిలబడి మరో దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావలసి వస్తుందని తెలిపారు. కార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఏ.ఎల్.ఓ, ఏ సి ఎల్, డి సి ఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. 1979 వలస కార్మిక చట్టాన్ని, 1996 కేంద్ర చట్టాన్ని, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు లో ఎలాంటి మార్పులు చేయకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కార్మికులకు ఇస్తామన్న మోటార్ సైకిల్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు. ఆగస్టు 1వ తేదీ జరిగే మండల మహాసభను భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



*నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష యంగా పన చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుబాల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి, ఎంపిటిసి ప్రభారీలు పోకల వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, చింత కుంట్ల సోమిరెడ్డిలు అన్నారు, బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాల యంలో మండల బిజెపి అధ్యక్షుడు చింతకుంట్ల రాజేష్ అధ్యక్షతన నిర్వహిం చిన ఎంపీటీసీ జెడ్ పి టిసి ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును బిజెపి కి అనుకూలంగా మలుచుకొని అభ్యర్థులు గెలుచుకుంటూ పోతేనే రాష్ట్రంలో అధికారంలోకివస్తామన్నారు ప్రజల్లోకి పార్టీని, పార్టీ విధానాలని బలంగా తీసుకెళ్లాలంటే ఇది సరైన సమయమన్నారు. ప్రజలను, ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఇంకా ఎన్నో పథకాలతో దేశంలో కోట్ల మందికి లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయకుమార్, మండల ప్రధాన కార్యదర్శులు పల్లెపంగ వీరబాబు, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, ఆకుల జగతయ్య, అంబటి నాగేశ్వరరావు, గొడ్డేటి పవన్ కుమార్, పుల్లెంల సతీష్, ఉప్పల జగదీష్, పెండెం నాగరాజు, మదనాచారి, కారింగుల లక్ష ్మయ్య పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇండ్లపై సర్వే

*నేరేడుచర్ల జూలై 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమలో భాగంగా 52 వ రోజు బుధవారం పురపాలక సంఘం పరిధిలో ప్రస్తుత వర్షాకాలంలో కూలిపోయె స్థితిలో ఉన్న ఇండ్లపై సర్వే నిర్వహించారు, 14వ వార్డులోని యూనియన్ బ్యాంక్ సందు ఏరియా లో తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సి నదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు , సమ భావన సంఘ గ్రూపుల ఏర్పాట్లపై చైతన్య కల్పించారు, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 6వ వార్డులోని రామాపురం బైపాస్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు, 8వ వార్డు శాంతినగర్ నందు మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో టి పిఎస్అంజయ్య , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పిలు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## గెస్ట్ అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్ నగర్ టౌన్, జూలై 23, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీ గా ఉన్న అధ్యాపక పోస్టులకు గెస్ట్ ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళా శాల ప్రిన్సిపల్ ఎస్. రామారావు బు ధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలి పారు. డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న మ్యాథ్స్ 1, తెలుగు1, కామర్స్ 1, కంప్యూటర్ సైన్స్ 1 సబ్జెక్టు లు బోధిం చేందుకు సంబంధిత సబ్జెక్టు లో పీజీ తో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ అదన పు అర్హతలు ఉండాలని బోధన అను భవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుం దని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల లో ఓసి, బీసీ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీ లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 26 న శనివారం సాయంత్రం 4:30 లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు

## పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

*చింతలపాలెం (ప్రభాత వార్త) జూలై 23 :*



పశు వైద్య శిబిరాలను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని స్థూపం బజార్లో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ, సూడి పరీక్షలు, చర్మ వ్యాధులు, దుడుల నట్టల నివారణకు అవసరమైన ఇంజక్షన్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా పశువైద్య శిబిరాలను తరచుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పశుపోషకుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఏఎంసీ సెక్రటరీ సంతోష్, నవీన్, బత్తుల సైదిరెడ్డి, వెటర్నరీ డాక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, గోపాల్ మిత్ర సిబ్బంది ద్వీపు చారీ, రమాకాంత్ , రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్



*గరిడేపల్లి, జూలై 23, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యాసంస్థలను చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల పిలుపుమేరకు బుధవారం బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యాసంస్థలను మూసివేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు పోలంపల్లి వేణు గౌడ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో విపరీతంగా ఫీజులు పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని సామాన్య కుటుంబానికి చెందిన విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివే విధంగా ప్రైవేటు విద్యాసంస్థలు పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గుండు వంశీ, జక్కుల వినయ్, నర్సింగ్ అనిల్, మల్లారపు నవీన్, గుండు వినోద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది: ఎమ్మెల్సీ

*తుర్కపల్లి, జూలై 23 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమార్తె సక్షాల్ పటేల్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2200 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలని తమ అభిప్రాయం అన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో





చదువుతున్న విదార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ప్రభుత్వ ఎమ్మెల్సీ అయ్యారు ఈ వేదిక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గం లోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజ్బుగుతుందన్నారు .గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఎంఈఓ మాలతి, తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా : ప్రభుత్వ విప్



*మోటకొండూర్ జూలై 23 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర వెలకట్టలేనిది మీడియా ఎప్పుడు ప్రజలవైపే ఉండాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు . మండల నూతన మోటకొండూర్ ప్రెస్ క్లబ్ ఇటీవలి ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి నీ,ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు నీ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి లు శాలువాతో సన్మానించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మండలంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని,ప్రెస్ క్లబ్ కి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఉస్మాన్, సహాయ కార్యదర్శులు పుల్లె నరేష్, కోలా పరుశురాం , చంద్రకళ వెంకట్రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునా ధరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, కంకల ఎలేందర్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, యూత్ ఉప అధ్యక్షుడు జూకంటి మధు, ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేశ్, నేనే ముంతల సంతోష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారి సేవలో సినీ నటుడు మురళీమోహన్

*యాదగిరిగుట్ట జూలై 23 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని మాజీ ఎంపీ సినీ నటుడు నిర్మాత మురళీమోహన్ దర్శించుకుని ప్రత్యేక పూ జలు చేశారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు గోత్రనామార్చనలతో సువర్ణపుష్పార్చన చేశారు. అనంతరం పేద ఆశీర్వచనమండపంలో వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు.

## పాఠశాలల బంద్ విజయవంతం

*మోటకొండూర్ జూలై 23 ప్రభాతవార్త*

విద్యారంగ సమస్యలపై ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, పీ డీ ఎస్ యూ, ఏ ఐ వై ఎఫ్ వంటి విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి అందులో భాగంగా మండల కేంద్రంలోని పాఠశాలలను బంధు విజయవంతం చేసినట్లు ఏ ఐ ఎస్ ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ మండల నాయకులు బోలగాని అశోక్, బీరకాయ మధు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులపై ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్ర చట్టం తీసుకురావాలని. ఖాళీ ఉన్న టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని. పెండింగ్ ఉన్న స్కాలర్షిప్లో మరియు ఫీజు రియాల్టీమెంటు నిధులను విడుదల చేయాలని. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలని. పెండింగ్ మెస్ కార్పొరేషన్ విడుదల చేయాలని. అద్దె భవన్లో నడుస్తున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించాలని. విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని. జూనియర్ ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాముల సునీల్ కుమార్, ఆలేటి సాయికుమార్, వసవరి శ్రీకాంత్, గాదగాని మణికంఠ, యాదగిరి, జీవికలపల్లిగణేష్, పాల్గొన్నారు

## శ్రీ స్వామి వారి హుండీ ఆదాయం 2.45 కోట్లు



*యాదగిరిగుట్ట, జూలై 23 ప్రభాతవార్త.*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 41 రోజుల హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ ఈవో వెంకట్రావు పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ ఆదాయ వివరాలు మొత్తం నగదు.. 2,45,48,023.00(రెండుకోట్ల నలభై ఐదు లక్షల నలభై ఎనమిది వేల ఇరవై మూడు రూపాయలు, మిశ్రమ బంగారం: 38 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 800 గ్రాములు భక్తుల మొక్కల ద్వారా వచ్చినట్లు చెప్పారు. విదేశీ కరెన్సీ విరాళం అమెరికా 1036 డాలర్లుఆస్ట్రేలియా 5 డాలర్లు ఇంగ్లాండ్ 45 పౌండ్స్ సౌదీ అరేబియన్ 5 రియల్ సింగ పూర్ 10 డాలర్స్ కతర్ 1/2రియల్ ఒమన్ 500 బైస అరబ్ ఎమిరేట్స్ 70 ధీర మ్స్ శ్రీలంక 500. మలేసియా 23 రింగిట్స్. కెనడా 20 డాలర్స్ బెహ్రెన్ 2 వచ్చినట్లు తెలిపారు.

# యాదగిరి గుట్ట వార్త

## అలుపెరుగని ఉద్యమాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ



*మోటకొండూర్ జూలై 23 ప్రభాతవార్త*

అలుపెరుగని ఉద్యమాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని అన్నారు మండలం కేంద్రంలో బుధవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం లో పాల్గొని మాట్లాడారు వలిగొండ మండ లంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జిల్లా 4వ మహాసభను విజయ వంతం చేయాలని కరపత్రం విడు దల చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాణిక్యం ,మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బోల శీను, పల్లె వెంకన్న, మంచాల రాధమ్మ ,పసుల నరసింహ, బీరకాయల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## పల్లె దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*తుర్కపల్లి, జూలై 23 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని పల్లె దవాఖానను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది ఉన్నారో లేరో పరిశీలించారు. ఎం ఎల్ హెచ్ పి అందుబాటులో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారు అని అడిగారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన చిన్నపిల్లల తల్లులని ఏ ఆసుపత్రిలో డెలివరీ జరిగిందని అడిగారు. రెగ్యులర్ చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తల్లులు డెలివరీ అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ ఫిమేల్ కరీంబి, ఆశా వర్కర్ మంజుల పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

తుర్కపల్లి , జూలై 23 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ధరావత్ జగన్ నాయక్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఇతర వామపక్ష విద్యార్థుల సంఘాల రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ను తుర్కపల్లి మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించాలని ,నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేని ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించలేదని ,మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి విద్యార్థులు గురవుతున్నారని, గత ఆరు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు 8150 కోట్ల పెండింగ్ లు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లవుడియా వెంకటేష్, అఖిల్, జస్వంత్, సంపత్ ,రామ్ చరణ్, మణికంఠ, పాల్గొన్నారు

# నేరాల నివారణకు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలి

సూర్యాపేట జూలై 23 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం. జిల్లా ఎస్పీ నరసింహ ,నిర్వహించారు. పోలీసు అధికారులు నేరాల నివారణలో సమిష్టిగా పని చేయాలని, క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని ఆదేశించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షి ంచారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. దుకాణ సముదాయల్లో, కాలనీలలో, గ్రామాల్లో, రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనిపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి అన్నారు. వర్షసూచన ఉన్నప్పుడు అప్రమత్తంగా పని చేయాలి, వరదలు, నీటి ప్రవాహం అవకాశం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి, ఎరువుల అమ్మకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రజలతో కలిసి మెలిసి ఉండాలి, ప్రభుత్వ హాస్టల్ లాంటివి విజిట్ చేయాలి అని ఆదేశించారు.సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ కు మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్ అందించి అభినందనలు తెలిపిన ఎస్పీ గారు.గంజాయి స్వాధీనం, నకిలీ విత్తనాల స్వాధీనం కేసుల్లో బాగా పని చేసినందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ను ఈరోజు సమీక్షా సమావేశం నందు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించారు. ఈ మేరకు ఐజి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందెంచే రివార్డులలో అత్యుత్తమైనది మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, నాగేశ్వరరావు, రామకృష్ణా రెడ్డి, నరసింహారావు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## సాధారణ ప్రసవాలు పెంచాలి

### ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్,అంగన్వాడి కేంద్రాల్లో మెను అమలుపర్చాలి.

### ప్రాథమిక స్థాయి లోనే విద్యార్థులకి తెలుగు, ఇంగ్లీష్ బాషలపై పట్టు సాధించాలి

.సూర్యాపేట జూలై 23 ప్రభాతవార్త:



ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలు పెంచేలా వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని అంబేద్కర్ నగర్ అర్బన్ పి హెచ్ సి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకక్షి ్మకంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఎన్ సి రిజిస్టర్, ఎనిమియా కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రసూతి ల వివరాలు వారికి అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. ఫార్మసీ స్టోర్ నందు ఉన్న డ్రగ్స్ వివరాలు అడిగి తెలుసు కున్నారు.1700 మంది హైపర్ టెన్షన్ కేసులు తమ పరిధిలో ఉన్నారు అని సిబ్బంది కలెక్టర్ కి వివరించారు.తదుపరి కలెక్టర్ ట్రైబల్ బాలుర వసతి గృహంలో ఉన్న బియ్యం, వాటర్ టాప్ లు పరిశీలించారు.విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులు లైబ్రరీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలోకి వెళ్ళి హాజరు వివరాలు పరిశీలించారు. పిల్లలు రోజు అంగన్వాడీ కి వచ్చేలా చూడాలని సూచించారు.ఈరోజు వచ్చిన పిల్లల పేర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుడ్లు, బియ్యం, వంట సామాగ్రి ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల్లో మెను అమలు పర్చాలని సూచించారు.తదుపరి గవర్నమెంట్ పబ్లిక్ స్కూల్ సందర్శించి 1,2 వ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులచే ముచ్చటించారు. అలాగే 5 వ తరగతి గదిలో జరుగుతున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చదివించారు. విద్యార్డులు మంచిగా చదవటంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసిప్రాథమిక స్థాయి నుండే విద్యార్డులు తెలుగు, ఇంగ్లీష్ భాష లపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ హెడ్ మాస్టారు కరుణ రాణి, నవ్య, వార్డెన్ కోటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

సూర్యాపేట జూలై 23 ప్రభాతవార్త



:పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొప్పు వేణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వచ్చే సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సి న బాధ్యత మనపై ఉందన్నారు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ కమిటీ పని చేస్తుందని చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు అన్నారు.ఈ సమావేశంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్దీన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధారవత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సి ంహ చారి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, అబ్దుల్ కరీం, మాద్దుల నవీన్, ఉప్పల సత్యనారాయణ, గోపగాని పెద్ద వెంకన్న, దాసరి తిరుమలరావు, గోగుల పద్మ సత్తిరెడ్డి యూడీసీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యపట్ల శ్రద్ధ వహించాలి

....సూర్యాపేట టౌన్, జూలై 23, ప్రభాతవార్త:

నేటి యాంత్రిక యుగంలో ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రణతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి కళ్యాణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టార్ బ్యాంకెట్ హాల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ప్రణతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్మెంట్ పెండ్యాల ఉదయ్ భాస్కర్, రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా న్యూరో సైకియాట్రి వైద్య సేవలను ప్రణతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉదయం లేదా సాయంత్రం అరగంట అయిన వ్యాయామం చేయాలని దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు కూడా చెక్ పెట్టవచ్చు అన్నారు. ప్రణతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో గ్యాస్ ఎంట్రాలజీ వైద్య సేవలు,గైనకాలజీ, పలమనాలజీ, చిన్న పిల్లలకు శాస్త్ర చికిత్స సేవలు, క్యాన్సర్ చికిత్సలను నిర్వహించడం జరుగుతుందని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెడిసిన్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో హాస్పిటల్ స్టాప్ రాజశేఖర్, హేమలత, కేవీపీ స్ జిల్లా కార్యదర్శి కోటగోపి , నాయకులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## శివ యువజన సంఘం అధ్యక్షునిగా సాదుల ప్రవీణ్

బొమ్మలరామారం జూలై 23 ప్రభాతవార్త :



బొమ్మలరామారం మండల కేంద్రంలోని శివ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా శివ యువజన సంఘం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా సాదుల ప్రవీణ్ ను బుధవారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ శివ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని శివా యువజన సంఘం తరఫున సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో: గంగోజి కృష్ణ చారి రవి నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి రాంపల్లి మధు రాంపల్లి దామోదర్ ఏషబోయిన రవి కారింగుల నవీన్ పాల్గొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నూతనకల్.. జూలై 23 ప్రభాతవార్త.



.మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని,మద్యం సేవించి వాహనాలను నడపం దని,హెల్మెట్ ను ధరించడం,సీటు బెల్టును వేసుకోవడం,ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం వంటి అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

తిరుమలగిరి జూలై 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ పిలుపులో భాగంగా తిరుమలగిరి మండలం కేంద్రం లోని జడ్పిహెచ్ఎస్ మోడల్ స్కూల్ లలో బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తిరుమలగిరి మండలం అధ్యక్షులు బి. భాను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిరక్ష ్యల్లం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు.విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనుష్, రామ్ చరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# .మహాలక్ష్మీ పథకం లో నేటికీ 200 కోట్లకు చేరిన ఉచిత ప్రయాణం

*సూర్యాపేట టౌన్, జూలై 23, ప్రభాతవార్త:*

పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి నేటి వరకు మహాలక్షి ్మ పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా సూర్యాపేట డిపో నందు ఈ కార్యక్రమం లో ఆర్డిఓ వేణుమాధవ రావు ఇన్చార్జి డి జయప్రకాశ్ రెడ్డి . ఆర్ ఎం భీమ్ రెడ్డి, పాల్గొని మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది మరియు ఈ మహా లక్షి ్మ పథకాన్ని పై చదువులకు, వ్యాపారాలకు మరియు ఆరోగ్య రీత్యా హాస్పిటల్ వినియోగించుకోవాలని వివరించారు...సూర్యాపేట డిపో పరిధిలో 2 కోట్ల 11 లక్షల ఉచిత ప్రయాణాలు చేసి 122 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమం లో... ప్రతి రోజు సూర్యాపేట డిపో బస్సులలో ప్రయానిస్తూ... వివిధ హోదా లలో... గవర్నమెంట్.. ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న... మహిళామణులను.. 5 గురు ను గుర్తించి... వారికి శాలువాతో



సన్మానం చేసి..బహుమతి ప్రధానం చేశారు...అదేవిదంగా... స్కూల్స్ మరియు కాలేజీ ల యందు.. మహాలక్షి ్మ స్కీం గురించి రైటింగ్ కంపిటేషన్ నిర్వహించడం జరిగినది... అందులో 5 గురు విజేత లకు.. బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ సైదులు వ్యాఖ్యత గా వ్యవహరించారు.. కార్యక్రమం లో.. వీరాచారి, స్టేషన్ మేనేజర్ బిక్ష మమ్మ, ఆర్ వి సింగ్ , వెల్ఫేర్ బోర్డు మెంబర్లు మల్లిక, యూసుఫ్ లు వెంకటేశ్వర్లు, చారి,ఘని,రమేష్, జామ్లా.ఏ కాంబరము...మరియు గ్యారేజి సిబ్బంది.స్కూల్ కాలేజీ.విద్యార్థులు..వారి తల్లిదండ్రులు. మహిళలు ప్రయాణికులు.. తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.




# రాష్ట్ర రైస్ మిల్లల అసోసియేషన్ కార్యదర్శిగా పసునూరి నాగభూషణం ఎన్నిక

*భువనగిరి, జూలై 23 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లు పారిశ్రామికవేత్త పసునూరి నాగభూషణం రాష్ట్ర రైస్ మిల్లుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పలువురు రైస్ మిల్లుల ప్రతినిధులు నాగభూషణం అభినందించారు.

# నాగవారిగూడెం లింగవారిగూడెంకుల బిటి రోడ్డు వేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 23 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని గొల్లగూడెం, నాగంవారిగూడెం గ్రామాలకు బిటి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణం బిటి రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆద్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్‌లోని ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజపి మండల అద్యక్షులు సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ రోడ్డు మంజూరు కోసం ఏళ్ల తరబడి వినతిపత్రాలను అందించినా ఇప్పటి వరకు సమస్యను పరిస్కరించలేదన్నారు. వర్షాకాలం వచ్చిన సమయంలో వరదల మూలంగా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిల్చిపోతున్నాయన్నారు. అదే విధంగా అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపు లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, తక్షణం రేషన్ షాపును మంజూరు చేయాలన్నారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్, గోదుమగడ్డ జంగారెడ్డి, ముక్కర్ల లింగస్వామి, సుర్వి వెంకటేష్, గోదుమగడ్డ మహేందర్‌రెడ్డి, సుర్వి నరేష్, శేఖర్, ఎలిమినేటి రాజేందర్‌రెడ్డి, సామ రఘుమారెడ్డి, వంటల రవి, గుండు లింగస్వామి, సుర్వి మహేష్, నరేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అన్యాలపు లింగస్వామి, ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, సుర్వి శేఖర్, మహేష్, గ్రామాల ప్రజలు తదితరులున్నారు.

# ఘనంగా పార్లమెంట్ సభ్యులు చామల పుట్టినరోజు వేడుకలు

*భువనగిరి రూరల్ జూలై 23 ప్రభాతవార*



:భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం భువనగిరి మున్సిపల్ రాయగిరి లోని సహృదయ వృద్ధ అనాథ ఆశ్రమం లో కాంగ్రెస్ నాయకులు అతహర్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ మెంబర్ తంగెల్లపల్లి రవి కుమార్, కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల బాలయ్య, శివ, సుధాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మహాలక్ష్మి లను చేసిన ఉచిత బస్సు ప్రయాణం

## మూడు నూతన బస్సులు ప్రారంభం మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 23 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలోని మహిళలు మహాలక్షి ్మ లు అయ్యారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ సంబరాలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్షి ్మ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి మహిళలు 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలు ఆధా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత ప్రయాణం అమలు చేయడం వలన ఎంతో మంది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు,విద్యార్థినులకు ఆసరాగా నిలిచింద న్నారు.చార్జీల భారం తగ్గిందన్నారు. సంబరాల సందర్భంగా విద్యార్థినులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. రెగ్యులర్ గా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే మహిళలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. వయా బొమ్మకల్ మీదుగా సూర్యాపేట, కేశవాపురం, దిలావర్ పూర్ గ్రామాలకు ఏర్పాటు చేసిన నూతన బస్ సర్వీస్ లను ప్రారంభించారు. కేశవాపురం, దిలావర్పూర్ గ్రామాలకు బస్సు ఏర్పాటు చేయటంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రీజియన్ మేనేజర్ కె.జానీరెడ్డి, డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ భారతి భాయి, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ క్రికెటర్ జానీ, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్.నాగు నాయక్, సిద్దు నాయక్, సారెడ్డి శంకర్ రెడ్డి బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేట్ కళాశాలల విద్యా వ్యాపారంను అరికట్టాలి




*మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం విద్యార్థి సంఘాల పిలుపు మేరకు పాఠశాలల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు ధర్నా, నిరసనల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు,డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి భావనఆదినా రాయణ మాట్లాడుతూ కార్పోరేట్ కళాశాలల విద్యా వ్యాపారాలను అరికట్టాలని, నిరుపేద విద్యార్థులకు 25 శాతం రాయితీలు ఇవ్వాలని, ఫీజు నియంత్రణ చట్టాలు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మేడిపల్లి అశోక్,వెంకటేశ్వర్లుతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

*మిర్యాలగూడ. జూలై 27 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం లోని తుంగపహాడ్ గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామ కార్యదర్శి మాధవరెడ్డి, హై స్కూల్ హెచ్ఎం మంగళతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఒక్కటే మార్గమని, వనమహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాలు శ్రీనివాస్, కోట నాయక్, షాహిద్,మమత, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్.

*సూర్యాపేట టౌన్, జూలై 23, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు పివైఎల్ నాయకులు బండి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు నిధులను కేటాయించాలని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం




చేయాలని అద్దే భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని విద్యా కమిషన్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బందు నిర్వహించడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు లేకుంటే భవిష్యత్తులో ప్రత్యక్షమైన ఆందోళనలకు పిలుపునిస్తామని ఎమ్మెల్యే ఎంపీ మినిస్టర్ ఇండ్ల ముట్టడిలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, మాధవ్, శ్రావణ్ శివ, జస్వంత్ వినయ్ సంతోష్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై పోరాటం

*..మోతె .. జూలై 23 ప్రభాత వార్త*

.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పై దశల వారీగా పోరాటం సాగిస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి)నాయకులు అన్నారు. బుధవారం పాఠశాలలు, ఉపాధ్యాయుల తక్షణ సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మండల తహసిల్దార్ ల ద్వారా వినతి పత్రాలు అందించి కార్యక్రమంలో భాగంగా మోతె మండల తహసిల్దార్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పబ్బాతి వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సిహెచ్ సింహాద్రి, బి.లాలు, దామల్ల కోటేశ్వరరావు మాట్లాడారు. అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతులు తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25 ను



సవరించాలని, ఉద్యోగుల, జిపిఎఫ్ టిఎస్ జిఎల్ఐ లోన్స్ ,మెడికల్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని ,ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో ధర్నా చేపట్టి, ఆగస్టు 23న హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వరరావు, సీనయ్య, పరమేష్ ,నరేందర్ వీరాంజనేయులు ,సాయి శ్యామ్, యాదయ్య, నాగన్న, వెంకటరామిరెడ్డి ,జానయ్య, లక్షీ ్మనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

*మోత్కూర్ జులై 23 ప్రభాతవార్త*

మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్,అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బి సు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తండా సత్తయ్య, సుదగాని పాండు, , అడ్వకేట్ పర్రేపాటి యుగంధర్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముధం జయశ్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ఉపాధ్యక్షురాలు కురుమిళ్ళ ప్రమీల, కార్యదర్శి చింత సోమ నరసమ్మ,మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్,



సింగిల్విండో ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ లీదీ. సమీర్, గుర్రం లక్షీ ్మ నరసింహారెడ్డి, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లీదీ. ఆయాజ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్,లీది సెల్ అధ్యక్షుడు మెంట సురేష్, మెంట నగేష్, చిర్రాబోయిన కొమురయ్య,కారుపోతుల శ్రీనివాస్,బండారు ప్రశాంత్ రెడ్డి,దేవరపల్లి రంగారెడ్డి, వంగరి రాములు,సామల ప్రకాష్ రెడ్డి, లీదీ. మునిర్,బద్దం నాగార్జున్ రెడ్డి,బండెల రవి,గందమల్ల ప్రవీణ్,బై బాబర్,అవిశెట్టి స్వామి, జంగా నాగయ్య, జ్యోతి, సతమ్మ, మంగమ్మ,స్వప్న, తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా భరోసా కార్యక్రమం

*తిరుమలగిరి జూలై 23 ప్రభాతవార్త.*



సూర్యాపేట జిల్లా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు ప్రజా భరోసా కార్య క్రమ ంలో భాగంగా బుధవారం రోజు తిరుమలగిరి పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక అనంతరం మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లను అలవర్చుకోవాలని చెడు ప్రభావానికి గురి అవ్వద్దని కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు, ప్రయోజకులై ఆసరా అవుతారు అని నమ్మకంతో అంటారు వాటిని నెరవేర్చడం పిల్లల బాధ్యత అన్నారు. మన బాధ్యత లక్ష్యాలను గుర్తించి వాటి సాధనకు క్రమశిక్షణతో పట్టుదలతో నిరంతర కృషి చేసి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో 20 వేల మొక్కలను నాటాలి, పెంచాలి

*మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఖాజా అజ్గర్అలీ మాట్లాడుతూ మేళ్లచెరువులో 20వేల మొక్కలను రోడ్లకు ఇరువైపులా, కూడళ్లలో, చెరువు కట్టలకు ఇరువైపులా, కాలువ కట్టలకు ఇరువైపులా, దేవాలయా ల్లో, పరిశ్రమలలో నాటాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఏపివో కన్నెకంటి శైలజ,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్తోపాటు మాజీ ప్ర జా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు, గ్రామపంచాయితీ మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే దిశా నిర్ధేకం

*సూర్యాపేట, జూలై 23 ప్రభాతవార్త:*

పట్టణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే దిశానిర్దేశకమని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 100 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక 47వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా స్వచ్ఛత, పారిశుద్ధం నిర్వహణలో పౌరుల భాగస్వామ్యం, మున్సిపాలిటీ నిర్వహించాల్సిన సేవలు, అలాగే ప్రజలు అనుసరించవలసిన క్రమశిక్షణాత్మక పద్ధతుల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పనితీరును సమీక్షి స్తూ, ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. నిత్యవసర వనరుల వినియోగంలో పొదుపు గా వ్యవహరించాలని కోరారు. .ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ డి.ఇ.సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఏ.ఇ .తిరుమలయ్య ,ఆర్.ఐ లు యమ్.డీ.గౌసుద్దీన్,ఇండ్ల మనోజ్,యాదగిరి,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,వార్డు ఆఫీసర్ విజయ,వార్డు ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ,మున్సిపల్ సిబ్బంది, జవాన్లు, వార్డు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి



# జన్మదిన వేడుకలు

*నూతనకల్.. జులై 23 ప్రభాతవార్త..*

. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కట్ల మల్లారెడ్డి గుగులోత్ కృష్ణా నాయక్ బస్సుల అశోక్ యాదవ్ బొడ్డుపల్లి అంజయ్య కుంట్ల చంద్రారెడ్డి మడ్డ లింగయ్య ఇమ్మారెడ్డి రాజబాబు రెడ్డి జటంగి గణేష్ యాదవ్ బంటు బద్రి మద్దెల సురేందర్ బోల్క సైదులు వీరబోయిన వెంకన్న గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు



# బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకోవాలి

## జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

*బొమ్మలరామారం జూలై 23 ప్రభార్తవార్త*

: ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు బీసీ 42 రిజర్వేషన్ పై బిజెపి ఎంపీలను నోటికొచ్చినట్లు ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నోటికొచ్చినట్టుగా బిజెపి ఎంపీలను తిట్టడం సరైన పద్ధతి కాదని, 42 శాతం రిజర్వేషన్ తెచ్చి చూపెట్టు, లేకపోతే బీసీ బిడ్డగా మంత్రి పదువైన తెచ్చుకొని చూపించు చూపించాను అన్నారు. కనీసం ముఖ్యమంత్రి దగ్గర నీకు బిసి బిడ్డగా మంత్రి పదవి అడిగే దమ్ము లేదని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వూట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, బాలరాజు, సీనియర్ నాయకులు గుండ్ల గోపాల్ మరియు కార్యకర్తలు పాల్గోనడం జరిగింది

# ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

**అత్యవసర విభాగంలో సిబ్బంది అందుబాటులో ఉండాలి.**

**సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి.**

*. సూర్యాపేట జులై 23 ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులపట్ల సిబ్బంది మర్యాదగా వ్యహరించాలని, వారు ఏ విభాగానికి వెళ్లాలో తెలియజేసే విధంగా సిబ్బంది చెప్పెవిదంగా ఉండేలా చూడాలని కలెక్టర్ నర్సింగ్ సూపర్డెంట్ రేణుక భాయ్ కి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ,పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో గల మాత శిశు ఆరోగ్య కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ విభాగాలకు సంబంధించిన గదులను పరిశీలించారు. రోజుకి ఎంతమంది గర్భిణీ స్త్రీలు వస్తున్నారు, వారిని రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా పరిశీలించారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీ తో పాటు వచ్చే అటెండెంటుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు మెడికల్ సర్వీసెస్ చాలా బాగున్నాయని కానీ ఎం సి హెచ్ సిబ్బంది పేషెంట్ల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు అయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సిబ్బందిని హెచ్వోడి వీరేక్షి ంచాలని కలెక్టర్ తెలిపారు. మాత శిశు ఆరోగ్య కేంద్రానికి గర్భిణీ స్త్రీలను పరిశీలన నిమిత్తం తీసుకొని వచ్చిన గిరి నగర్ చెందిన ఆశాలు పారిజాతం, ఆదిలక్షి ్మతో ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం నలుగురు గర్భిణీలను పరిశీలన నిమిత్తమై తీసుకొని రావడం జరిగిందని వారు పేర్కొన్నారు. అమ్మ పాలన సహాయ కేంద్రం వద్ద గర్భిణీల నమోదు రిజిస్టర్ను పరిశీలించారు. మఠంపల్లి మండలానికి చెందిన బక్కపల్లి గ్రామవాసి బచ్చలకూర రూప మూడవ డెలివరీ



కోసం ఆసుపత్రికి రావడం జరిగిందని ఇక్కడ సిబ్బంది సేవలు చాలా బాగున్నాయని ఆమె వివరించారు. అనంతరం గర్భిణీలవార్డును పరిశీలించారు. అక్కడ చెరుకుపల్లి గ్రామాన్నించి వచ్చిన రమాదేవి కి సాధారణ ప్రసవం జరిగిందని బాబు పుట్టాడని సంతోషంగా తెలిపింది. రేపాల పిహెచ్ సి నుంచి మేక అనిత ఏడో నెల గర్భవతి జనరల్ చెకప్ కు తీసుకుని వచ్చిన ఆశలతో ఆయన మాట్లాడారు. గర్భిణీలను జనరల్ చెకప్ కు తీసుకువచ్చి ఆశాలకు అన్ని సదుపాయాల ఉన్న ఒక విశ్రాంతి గది కేటాయించాలని హెచ్ ఓ డి కి కలెక్టర్ తెలిపారు. పేషంట్లతో వచ్చిన సహాయకులకు విశ్రాంతి కొరకు తాత్కాలిక షెడ్డు నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర విభాగాన్ని పరిశీలించారు. ఈ విభాగంలోని సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం క్రిటికల్ కేర్ యూనిట్ ను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీకాంత్, గైనకాలజీ హెచ్ఒడి పద్మజ, నర్సింగ్ సూపర్డెంట్ రేణుక భాయ్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త*





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి మరియు స్వామివారి జన్మనక్షత్రమైన ఆ రుద్ర నక్షత్రం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్స వం, గోపూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవ చనం, పలు రకాల పూలమాలలతో శివపార్వతుల అలంకరణ, పట్టువస్త్రాల సమర్పణ, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, పల్లకీసేవలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివ విష్ణువర్ద నశర్మ,శి వధనుంజయశర్మ,భానుకిరణ్శర్మ,కర్నాటి సత్యనారాయ ‍ ణరెడ్డి,గో విందరెడ్డి,కమతం శ్రీనివాసరావు,వసుపులేటి శంభయ్య,కూన్రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డితోపాటు ధర్మకర్తలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేజర్లకు సాగునీటి విడుదల

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ. జులై 23 ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని వజీ రాబాద్, ముల్కల కాలవ మేజర్ లకు వానాకాలం సాగునీటి అవసరాల కొరకు సాగు నీటిని బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ).ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి గేట్లు ఎత్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయకట్టు ప్రాంతంలోని రైతులు సాగు నీటిని వృధా చేయకుండా ఆయకట్టు చివరి రైతులకు సాగునీరు అందేలా చూడాలన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా నిర్దేశించిన తూములు మైనర్ల ద్వారా సాగునీటిని మళ్లించుకుని వినియోగించుకోవాలని, అక్రమ మోటర్లు వేయకుండా, అనధికారిక గండ్లు పెట్టకుండా సాగునీటి అధికారులు సిబ్బంది సమన్వయంతో పర్యవేక్షి ంచాలన్నారు. పంటల సాగుకు నిర్దేశించిన ప్రణాళిక మేరకు విడుదల చేసే సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్.మాజీ ఎంపీపీ ఎస్ కే జిందా.మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి. కాంగ్రెస్ నాయకులు సా రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

**కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు వివరాలను**

**సేకరించిన క్లూస్ టీమ్, ఆర్టీసీ అధికారులు**

*మిర్యాలగూడ. జూలై 23 ప్రభాతవార్త*

నైట్ హాల్ట్ నిమిత్తం పార్క్ చేసిన మిర్యాలగూడ ఆర్టీసీ బస్ కు నిప్పు పెట్టగా పాక్షి కంగా దగ్ధమైన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రూరల్ సీఐ పీఎన్ డీ ప్రసాద్.ఎస్ఐ లక్ష ్మయ్య, ఆర్టీసీ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సు తడకమళ్లలో నైట్ హాల్ట్ నిమిత్తం ఉంచి



సమీపంలో కండక్టర్, డ్రైవర్ నిద్ర పోయారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు బస్ కు నిప్పంటించి తగలబెట్టారు. గుర్తించిన కండక్టర్, డ్రైవర్



ఫైర్ స్టేషన్ తో పాటు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేయగా బస్సు పాక్షి కంగా కాలిపోయింది. గ్రామానికి చెందిన వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించి విచారిస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఆర్టీసీ కండక్టర్ బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, డీఎం రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు.

# విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టాలి

**మండల విద్యాధికారి వెంకటరెడ్డి**

*మేళ్లచెరువు జూలై 23 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాలను మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి పరిశీలించారు.విద్యార్థు లకు మెను ప్రకారంగా పోషక ఆహారములతో నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. వంటలు చేసే విధానములను, ఆ హారములను భోజనం చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు,స్కూల్ కమిటి సభ్యులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ విద్యను తలదన్నేలా ఆలేరు ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాలు.

### కూతురు సక్వాల్ పటేల్ జన్మదినం సందర్భంగా బూట్ల పంపిణీ లో తీన్మార్ మల్లన్న



*రాజపేట, జూలై 23 ప్రభాతవార్త*

విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పుల కోసం నిరంతరం కృషి చేయనున్నట్లు, వచ్చే ఏడాది మరిన్ని సేవా కార్యక్రమాలను ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్!! తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షత వహించగా తన కూతురు చింతపండు సక్వాల్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని మండలంలోని 13 ఉన్నత 23 ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల 2700 మందికి ఉచితంగా బూట్లు, సాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న చేపట్టిన సందర్భంగా



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఓటర్లు కాకపోవడంతో నాయకులు ప్రత్యేక శ్రద్ధ విద్యార్థులపై చూపరని, తాను కూడా రాజకీయం చేసే సమయంలోనే రాజకీయం చేస్తానని చెప్పారు. కార్పొరేట్ విద్యార్థులను తలదన్నే రీతిలో వచ్చే ఏడాది ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తగు సహకారం అందించనున్నట్లు తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. ఢిల్లీ, స్ప్రింగ్ ల్యాండ్లలోని విద్యాలయాల పరిశీలన నిమిత్తం ముఖ్యమంత్రిని అనుమతి కోరినట్లు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. సిస్టం ను మార్చేందుకే రాజకీయాల్లోకి వచ్చినట్లు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 8,9, 10 తరగతి విద్యార్థులకు నెలకు ఒకసారి పోలీసు, వ్యవసాయ, రెవెన్యూ లాంటి ఇతర శాఖల అధికారులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల కంటే ఎన్నో రెట్లు మెరుగు అన్నారు. తాను జర్నలిస్టుగా ఉన్న సమయంలో ప్రైవేటు విద్యాలయాల ఆగడాలు, మోసాలను గుర్తించి బహిర్గతం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. గత సంవత్సరం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో నోటు పుస్తకాలు అందించినట్లు ఈసారి ఆలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ బూట్లు, సాక్స్ అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన సొంత గ్రామం మాదాపురంలో గతంలో ప్రో కబడ్డీ ని సుమారు 30 లక్షల రూపాయలతో నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేసి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసినట్లు తీన్మార్ మల్లన్న చెప్పారు. లక్ష్యాలు నెరవేరే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన విద్యార్థులను కోరారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని మల్లన్న చెప్పారు. జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని కొనియాడారు. గతంలో కంటే ఈ ఏడాది అధిక సంఖ్యలో ప్రైవేటు విద్యాసంస్థల నుండి విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలలో చేరిన డి.ఈ.ఓ గుర్తు చేశారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత తనది కాదని ఉపాధ్యాయులదేనని డీఈవో చెప్పారు. తీన్మార్ మల్లన్న ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు లక్ష ్యసాధన దిశగా పయనించాలన్నారు. ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ, క్యూ న్యూస్ ద్వారా విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నను ఎంఈఓ చందా రమేష్ గుప్త ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. మహిళా టీచర్లు చేనేత శాలులతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, శశికుమార్ శోభా, ప్రభాకర్, వసంత విజయలక్ష్మి మ్మ, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్, రవీందర్ రెడ్డి,కిరణ్ శ్రీనివాసులు, నమిల భరత్ కుమార్ గౌడ్, వివిధ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు తపస్ అధ్యక్షులు జానయ్య, పిఆర్టియు అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్న ను ముందుగా విద్యార్థులు ప్రత్యేకంగా నృత్యం చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

## భక్తిశ్రద్ధలతో రుద్ర హోమం, పరమశివుడికి రుద్రాభిషేకం



*రాజాపేట, జూలై 23 ప్రభాతవా ర్త*

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతానిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం మాస శివరాత్రి పురస్కరించుకొని రుద్ర హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాన్ని జరుపగా భక్తుల శివ నామస్మరణతో ద్రోహమ కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటగా గణపతి పూజ కార్యక్రమం పూజను ఆరంభించారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు, సోమయ్య, బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోలా శంకరుడికి అభిషేకాలు.



*రాజాపేట, జూలై 23 ప్రభాతవా ర్త*

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన మైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని బుధవారం రాత్రి పరమశివుడికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు చేయగా ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్కడ దేవి సోమరాజు పార్వతి దంపతులు, బల్ల దామోదర్ వరలక్ష్మి మ్మ, బిర్రు శ్రీనివాసులు భాగ్యలక్ష్మి మ్మ దంపతులు, రంగ నర్సింలు లక్ష్మి మ్మ దంపతులు, నంగునూరు రాజు, సోమయ్య, బిర్రు సుదర్శన్, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో భజన భక్తి గీతాలతో మార్మోగింది. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం, వివిధ పలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి. భక్తులచే అభిషేకాలు, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి

## జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని తీన్మార్ మల్లన్నకు వినతి

*రాజపేట, జూలై 23 ప్రభాతవార్త*




రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, ఉన్నత పాఠశాల ముందు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పలువురు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గాండ్ల నర్సింగరావు, దిడ్డి సత్తయ్య, బొంగుని ఉప్పలయ్య, ఐరేని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు



*యాదగిరిగుట్ట, జూలై 23 ప్రభాతవార్త*

దివ్యంగులకు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణంలో చేయుతగా 50 సిమెంట్ బస్తాలు ఇస్తానని, ప్రారంభోత్సవానికి పట్టుబట్టలు పెడతానని ప్రకటించినందుకు కృతజ్ఞతతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బుధవారం పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో దివ్యంగుల జిల్లా అధ్యక్షులు కోడిదల నరేష్, ఇప్పల రమేష్, అరె ఉదయ్, బోనగిరి నర్సింగరావు, అంతుల ఎల్లారెడ్డి, షబీర్, రాజు, హరి రాయల, యాదగిరి, చిలుక రేణుక, చెక్క రమేష్, చల్లురు రేణుక, జెలాబ్ సిద్దారెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



*ఆలేరు జులై 23 ప్రభాతవార్త*

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొత్తం అన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏ దశలో ఉన్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు బేస్ మీట్ పిల్లర్ లేబర్ వరకు కట్టిన వారికి ఇండ్ల ఫోటోలు తీసి అప్లోడ్ చేశారా అని హౌసింగ్ ఏఈని అడిగి తెలుసుకున్నారు ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని అనంతరం ఉన్నత లేవల్ లోపే బేస్మెంట్ కట్టుకోవాలని సూచించారు మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ను తక్కువ ధరకు ఇవ్వాలని ప్రతి మండలంలో ఒక కమిటీ వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలంటూ వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సత్యాంజనేయ ప్రసాద్ , ఎంపీఓ అనురాధ, హౌసింగ్ ఏ ఈ జ్యోతి,,పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు ,మహిళ సంఘాలు సభ్యులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి




*ఆలేరు జులై 23 ప్రభాతవార్త*

ప్తెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కంతి విక్రం అన్నారు. బుధవారం ఆలేరు మండలంలోని శారాజిపేట టంగుటూరు కొల్లూరు గోలనకొండ గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందు ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగే బంధు పిలుపులో భాగంగా ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ ముందస్తు అరెస్టు దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల పవన్ కళ్యాణ్, కంతి సాయికుమార్, పుట్టల రవికుమార్, పుట్టల శ్రీకాంత్, చిలుకు సిద్ధార్థ, ఆడేపు వంశీ ,పుట్టల కిషోర్, కాసోజు కర్ణాకర్, జనగాం సందీప్ ,పుట్టల విశాంత్, మానెగండ్ల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహలలో మెరుగైన మౌలిక సదుపాయల కల్పనకు మాస్టర్ ప్లాన్..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



*మునుగోడు జూలై 23 ప్రభాత వార్త*

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహలలో మెరుగైన మౌలిక సదుపాయల కల్పనకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాస్టర్ ప్లాన్ వేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల వార్డెన్లు,



కస్తూర్బా బాలికల విద్యాలయలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై అధికారులతో బుధవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు, చండూరు, నాంపల్లి ,మర్రిగూడెం, నారాయణపూర్, చౌటుప్పల్ కేజీబీవీ లతో పాటు... నారాయణపూర్ లోని గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, మునుగోడు లోని వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని మైనార్టీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు... చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ లో గల తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలికల గురుకుల పాఠశాల, సర్వేల్ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలు వాటి పరిష్కారం పై సుదీర్ఘంగా చర్చించారు. నాణ్యమైన విద్య ఎంత ముఖ్యమో విద్యార్థుల ఆరోగ్యం అంతకన్నా ముఖ్యమని, వసతి గృహాలలో సరిపడా బాత్రూమ్స్ టాయిలెట్స్, శుభ్రమైన కిచెన్ డైనింగ్, దోమలు రాకుండా కిటికీలకు మెష్ ఉండేలా చూసుకోవాలని తద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఒక్కో రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి సరిపడా మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు.

ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా బాలిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మౌలిక సదుపాయాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి స్పెషల్ ఆఫీసర్లు తీసుకొచ్చారు. రెసిడెన్షియల్ పాఠశాలలో అత్యవసరంగా చేసే పనులను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో కనీస అవసరాలు ( బేసిక్ నీడ్స్ ) తీర్చడానికి కావలసిన సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.. రెసిడెన్షియల్ పాఠశాలలను మైంటైన్ చేసే అధికారులు, ప్రిన్సిపాళ్ల ఆలోచన విధానంలో మార్పు చూడాలని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుతున్నారని ప్రతి ఒక్కరూ డెడికేటెడ్ గా పనిచేసి పరిణితి చెందిన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. డైట్ చార్జిలు పెంచిన తర్వాత కూడా భోజనంలో నాణ్యత పెరగలేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చారని.. విద్యార్థులకు భోజనం ఎలా పెడుతున్నారనే విషయాలు తెలుసుకోవడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్ట్ మహిళ నేత లక్ష్మి సెహగల్



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త*

సమాజ సేవతోపాటు వామపక్ష ఉద్యమ నాయకురాలిగా, స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో రెండవ ప్రపంచ యుద్ధంలో సై నికురాలిగా పనిచేసిన దివంగత లక్ష్మి సెహగల్ 12వ వర్ధంతిని పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఐద్వా మహిళ నాయకురాళ్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అద్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడిన మహిళ నాయకురాలిగా ఉంటూ 94 సంవత్సరాల వయసులో ఎన్‌డిఎ అభ్యర్థి అబ్దుల్ కలాంపై రాష్ట్రపతి పదవి పోరులో పోటీచేసిన వీరనారి లక్ష్మి సెహగల్ అన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఇందిరాల త్రివేణి, నాయకులు పల్లె వెంకటరెడ్డి, వెన్నెల బాలకృష్ణ, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, వట్టెపు సైదులు, పలువు రు మహిళలు పాల్గొన్నారు.

## వన మహోత్సవమును బాధ్యతగా తీసుకోవాలి.

### మున్సిపల్ కమిషనర్ రమాదేవి..



*కోదాడ, జులై 23, ప్రభాతవార్త:*

పచ్చని చెట్లను పెంచితేనే మానవాళికి ప్రాణవాయువు అందుతుందని మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ ప్రైమరీ స్కూల్ లో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ట్రస్టు సభ్యుడు చారుగండ్ల రాజశేఖర్ వెంటి లెటర్ తో ఆక్సిజన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, పైడిమర్రి సతీష్, పందిరి సత్యనారాయణ, షేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, మహంకాళి హుస్సేన్, పబ్బ గీతా, రమణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి అర్జీలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలి

### .జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

*కోదాడ, జులై 23, ప్రభాతవార్త:*

_.భూ భారతి ఆర్జిలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణ తో కలిసి ఆయన భూ భారతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. రెవిన్యూ సదస్సు లో 904 ధరఖాస్తులు వచ్చాయని, అందులో 196 సాధాబైనమా ధరఖాస్తులు ఉన్నాయని, 588 మందికి నోటీసులు ఇవ్వటం జరిగిందని అలాగే 16 మంది రైతుల భూ సమస్యలు పరిష్కరించటం జరిగిందని ఈ సందర్భంగా తహసీల్దార్ అదనపు కలెక్టర్ కి వివరించారు. వర్షాకాలం లో మున్సిపాల్టీ లో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని ఖమ్మం రోడ్డు లో ఉన్న షిర్డీ సాయి నగర్ బ్రిడ్జి ని అధికారులతో కలిసి పరిశీలించి మున్సిపల్ కమిషనర్ కి పలు సూచనలు చేశారు. తదుపరి 100 రోజుల కార్యాచరణ లో భాగంగా మున్సిపాల్టీ 8 వ వార్డు బాలాజీనగర్ లో ఆయన మొక్కలు ప్రజలకి పంచి నాటినారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షి ంచే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమన్నారు.

## ఈనెల 31వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

*రాజపేట, జూలై 23 ప్రభాతవా ర్త*

ఈనెల 31వ, తేదీ వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని కోఆర్డినేటర్ కె. మనోజ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ మధ్యలో బడి మానేసిన యువతి యువకులు నేరుగా పదవ తరగతి పరీక్షలు రాసేందుకు ఇంటర్ పూర్తి చేసేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఈ అవకాశాన్ని కల్పిస్తుందని వివరించారు ఇందులో భాగంగా మండల పరిధిలోని ఎస్ ఎస్ ఎన్ ఎమ్ జిల్లా పరిషత్ రఘునాథపురం పాఠశాలలో స్టడీ సెంటర్ పది, ఇంటర్ పూర్తి చేయుటకు ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ వివరించారు అర్హత గల ఉత్సాహవంతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రవేశాల కోసం ఈనెల 31వ, తేదీ ఆఖరి తేదీ అని వివరించారు. దరఖాస్తుదారులు జనన ధ్రువీకరణ, ఆధార్ జిరాక్స్, రెండు ఫోటోలు అవసరమని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కే. సత్యనారాయణలు తెలిపారు వివరాల కోసం 9010238791, 9912054799 లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెచ్చి చెప్పారు.

## యాదగిరిగుట్ట డిపో పరిధిలో రూ. 72 కోట్లు ప్రయాణ చార్జీలు ఆదా

*యాదగిరిగుట్ట, జూలై 23 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట డిపో పరిధిలోమహాలక్ష్మి ్మ పథకం డిసెంబర్ 9, 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, ఖిఖిమహిళలకు ళిగిది బస్సులలో ఉచిత ప్రయాణంఖిఖి కార్యక్రమం బుధవారం నాటికి రెండు లక్షల 25 వేల మంది మహిళలు 72 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలు ఆదాచేసుకున్నారని ఎ సి పి శ్రీనివాసనాయుడు చెప్పారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని వినియోగించుకొని, 6680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డిపోలో యాదాద్రి బస్ స్టేషన్ నందు జరిగిన కార్యక్రమం లో, యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ పావని, మెడికల్ ఆఫీసర్ జిల్లా పరిషత్ బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్ ట్టీసీ బస్సులలో ప్రతిరోజు ప్రయాణించే మహిళా ప్రయాణికులను బహుమతులు, శాలువాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ఏసీపీ ద్వారా విజేతలకు బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, గ్యారేజ్ ఇంచార్జ్ హనుమానాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 23 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ బుధవారం పట్టణంలో డివైఎఫ్ ఐ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్డులకు రావల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లన్నీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీ చింగ్ పోస్టల భర్తీతోపాటు మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అడ్డుకొని విద్యాహక్కు చట్టం అమలు చేసి ప్రైవేట్ విద్యా సంస్థలలో 25 శాతం పేద విద్యార్డులకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొబ్బి రాము, రామాల అనిల్, నకిన బోయిన శంకర్, ప్రేమ్‌కుమార్, సాయి, రవి, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నోముల అశ్విని సన్మానించిన తెలుగుదేశం పార్టీనాయకులు

*రఘునాథపల్లి, జూలై 23 ప్రభాతవార్త :*

ఇటీవల ప్రకటించిన జూనియర్ సివిల్‌జడ్జి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినందుకు మండలకేంద్రానికి చెందిన నోములు అశ్విని తెలుగుదేశంపార్టీ మండలపార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎన్టీఆర్ మోడల్‌స్కూల్ ఎందరో పేద విద్యార్థులకు వరం లాంటిదని ఇలాంటి అవకాశం వినియోగించుకొని ఉన్నతశ్రేణికి వెళ్లినందుకు చాలా గర్వకారణం అని వారు కొనియాడారు. మోడల్ స్కూల్లో విద్య అభ్యసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం మహమ్మద్ జహంగీర్, ఉమ్మగొని నరసయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, మండలం నాయకులు రామగుండం దశరథ, అడ్డూరి శ్రీనివాస్, గండికోట యాదగిరి, కాదునూరి మధుసూదన్, ఉమా గాని శ్రీహరి, కర్రే వంశీ, చెంచు బుచ్చిరెడ్డి, బైరగుని రాములు తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

*నర్మెట, జూలై 23 ప్రభాతవార్త :*

గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నర్మెట తహసిల్దార్ మోయిన్ ముస్తాబాకు పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తహసిల్దార్ స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివరాం, ఎం.వెంకటయ్య, కే.ఆగయ్య, బిర్రు ఉప్పలయ్య, బత్తిని భాస్కర్ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మరో మైలు రాయి

*మంథని రూరల్ ప్రభాతవార్త*

ప్రజా పాలనలో గత 18నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి మరో మైలురాయిని నెలకొల్పుకున్న సందర్భంగా మంథని బస్ స్టేషన్ లో మహిళలతో కలిసి బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఏ ప్రదేశానికైనా ఉచితంగా వెళ్లే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పెట్టిన మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఈ సందర్భంగా మహిళల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఇందిరా క్రాంతి పథకం ద్వారా కోటీశ్వరులను చేసేందుకు గాను కాంటిన్లు, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందని అన్నారు. అంతే కాకుండా మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు మంజూరు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈఆర్సి సలహాదారు కాచే శశిభూషన్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు ఫ్రెంటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్, కాసిపేట బాపు, డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, నితీష్, శైలేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు

### ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

*మంథని ప్రభాతవార్త*

ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న పేదోడి సొంతింటి కల నెరవేరలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద సగం నిధులు ఇస్తున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెడుతుందని ఆయన వివరించారు. పేద ప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలకు ముందే వెంటనే మంథని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులు వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సామాజిక అంశాలపై అవగాహన



*చిలుకూరు జులై 23 ప్రభాతవార్త*

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల అనుసారం బుధవారం చిలుకూరు పోలీస్‌సిబ్బంది ఆధ్వర్యంలో వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు మంచి అలవాట్లు సామాజిక అంశాలు లక్ష ్యం పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత రెడ్డి చిలుకూరు ఎస్సై సురేషు అనంతగిరి ఎస్సై నవీన్ కుమారులు మాట్లాడారు. పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత రెడ్డి మాట్లాడుతూ బాలికలు దృఢ సంకల్పంతో ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చినా ఉద్యమించాలన్నారు వేధింపులకు సంబంధించి ధైర్యంతో ఫిర్యాదు చేయాలని కోరారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను పూజించాలన్నారు.

### ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

*గరిడేపల్లి, జూలై 23, ప్రభాతవార్త*



:మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటిరత్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని గ్రామాలలో చిన్నపిల్లలకు వ్యాక్సిన్ క్రమం తప్పకుండా సక్రమంగా వ్యాక్సినైజేషన్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి పేషెంట్ తప్పకుండా ఆధార్ కార్డు తీసుకురావాలని, దానిని ఈ హెచ్ ఎం ఐ ఎస్ పోర్టల్ లో ఆన్లైన్ చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో డ్రై డే, ఫ్రైడే క్రమం తప్పకుండా పాటిస్తూ ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి సంబంధిత నివేదికలను సరైన సమయంలో జిల్లాకు పంపించాల్సిందిగా ఆదేశించారు. ఆమె వెంట వి సి సి ఎం లతీఫ్, ఐ ఎల్ ఆర్ టెక్నీషియన్ నరేష్ తోపాటు మండల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి నరేష్, యశోద, కృష్ణ, ఉపేందర్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## దృఢ సంకల్పంతో లక్ష్యం వైపు అడుగులు వేయాలి




*మఠంపల్లి జూలై 23 ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల లో బాలికలకు పోలీసు అవగాహన కార్యక్రమంకు నిర్వహించారు ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, స్థానిక ఓ. బాబు పాల్గొని విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు బాలికలతో కలిసి భోజనం చేశారు, కాన్ఫిడెంట్ బిల్డింగ్, మంచి అలవాట్ల పట్ల అవగాహన కల్పించారు. అసాధారణ పరిస్థితుల్లో బాలికలకు, మహిళలకు వ్యక్తిగత మానసిక ధైర్యం చాలా విలువైనవి ది। అన్నారు. వేధింపులపై ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డయల్ 100 పిర్యాదు చేయాలని గారు కోరారు. బాలికల మహిళల రక్షణలో నిరంతరంగా పని చేస్తున్నాము. ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయవద్దు అని కోరారు. దృష్టి మరలకుండా దృఢ సంకల్పంతో లక్ష ్యం వైపు కృషి చేయాలి క్రమశిక్షణతో చదువుకోవాలి అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను సాధించడానికి ముందుకుసాగాలి, ఉన్నతన స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న సీఎంఆర్ పూర్తి చేయాలి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



*మునగాల జులై 23 ప్రభాతవార్త*

వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టిని పరిశీలించారు. ఫార్మసీ స్టోర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో ఓపీ సేవలు పెంచే విధంగా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అనంతరం మునగాల లోని బాలాజీ పారుబాయిల్డ్ రైస్ మిల్ తనిఖీ చేశారు. ఢిపెండింగ్లో ఉన్న 32 ఏసీకే శనివారం లోపు మిల్లింగ్ చేసి బియ్యం ఎగుమతి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ రవీందర్ స్టాఫ్ నర్స్ జ్యోతి శ్రీ సూపర్వైజర్ శ్రీనివాస్ ఫార్మలాజిస్ట్ స్వాతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ఆశా వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

*నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:*



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన మేకపోతుల వెంకటేష్(23) యువకుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య కు పాల్పడినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఈనెల 21న ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారకమందు సేవించినట్లు పేర్కొన్నారు. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ బుధవారము మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు

*నడిగూడెం, జూలై 23, ప్రభాతవార్త:*



వర్షాకాలం ప్రారంభమైన గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు గాను ప్రజలు ఇబ్బందుల గురి కావద్దని నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి బుధవారం గ్రామంలో ప్రజలను కలిసి ఆవేర్ నెస్ కల్పించారు. గ్రామంలో వర్షపు నీరు, చెరువు అలుగు నీరు గ్రామం పై పడకుండా ప్రధాన వాగులను, కాలువలను జెసిబితో శుభ్రం చేయించారు. వరదకు గురయ్యే ప్రాంతాలలో గడపగడపకు తిరుగుతూ భారీ వర్షాలు పడుతున్నదున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. గ్రామంలో వరద తాకిడికి గురి కాకుండా పంచాయతీ కార్యదర్శి ముందస్తు చర్యలు చేపట్టడంతో ప్రజలు కార్యదర్శిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.